
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

జగిత్యాల

మంగళవారం | 1-8-2017

కొండపై శ్రావణ సందడి

● కనకసోమేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు
● వరదపాశం సమర్పించి మొక్కులు

- మల్లాపూర్

20



కనకసోమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

హరితహారానికి వర్షాభావం దెబ్బ

హరితహారానికి వర్షాభావం అడ్డంకిగా మారింది. ఎండలతో చాలాచోట్ల మొక్కలు వాడిపోతున్నాయి. మరికొన్ని చోట్ల గుంతలు తీసి నాటేందుకు సిద్ధంగా ఉంచి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. చాలా చోట్ల ట్రీగార్డులు ఏర్పాటు చేయకపోవడంతో నాటిన మొక్కలు పశువులకు అహారంగా మారుతున్నాయి. ఈ సీజన్‌లో జిల్లాలో 1.32 కోట్ల మొక్కలు నాటేందుకు అధికారులు లక్ష్యం పెట్టుకున్నారు. వర్షాభావం వల్ల ఇప్పటి వరకు కేవలం 50 లక్షల మొక్కలు మాత్రమే నాటారు. వర్షాలు కురియగానే నాటడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

9



నాటకుండా పడేసిన మొక్కలు



జగిత్యాలలోని డిగ్రీ కళాశాలలో వాడిపోయిన మొక్క

ఉద్వేగం.. ఉత్కంఠ

● కన్నీరుమున్నీరైన బాధితులు, కుటుంబ సభ్యులు
● చలించి కంటతడిపెట్టిన మీరాకుమార్
● బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం
● అనుమతి నిరాకరణతో సిరిసిల్ల బహిరంగ సభ రద్దు
● కరీంనగర్ టు జిల్లెల్ల ఉత్కంఠ పరిణామాలు
● ముగ్గురు ఎస్పీల సారథ్యంలో వందలాది మంది పోలీసుల బందోబస్తు

బాధిత కుటుంబీకులను ఓదారుస్తున్న మీరాకుమార్, నాయకులు



8లో..

దృశ్యాలు మధ్యపేజీల్లో

వాటర్ డేలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలి

● అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి
● కలెక్టర్ శరత్
● డబుల్ బెడ్‌రూం పథకానికి దరఖాస్తుల వెల్లువ

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ శరత్



6

- జగిత్యాల టౌన్

మైనార్టీ గురుకుల పాఠశాలలో
ఆర్డీవో తనిఖీలు

● బయటపడ్డ అవకతవకలు
● మెట్‌పల్లిలో ప్రిన్సిపాల్ తొలగింపు
● ధర్మపురిలో స్టాఫ్ నర్సు సస్పెన్షన్

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

9

మరిన్ని కోర్సులకు కౌన్సెలింగ్ అవకాశం కల్పించాలి

- 6 వరకు సర్టిఫికెట్ల పరిశీలన
- 1 నుంచి ఎంకాం వెబ్ ఆప్షన్స్
- పీజీసెట్ కౌన్సెలింగ్ క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ వరప్రసాద్



ఇంటర్వ్యూ

శాతవాహన యూనివర్సిటీ: 'శాతవాహన యూనివర్సిటీకి పీజీ సెట్ నిర్వహణ లేకపోయినప్పటికీ ఈ సారి మొదటి సారిగా కౌన్సెలింగ్ కేంద్రాన్ని యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం సంతోషకరం. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇప్పటి వరకు శాతవాహన యూనివర్సిటీ సొంతగా పీజీ సెట్, కౌన్సెలింగ్ నిర్వహించలేదు. 2017-18 విద్యాసంవత్సరానికి కొన్ని కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహించుకునేందుకు యూనివర్సిటీలో ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం కొన్ని కోర్సులకు మాత్రమే అవ కాశం ఇచ్చారు. యూనివర్సిటీలో ఉన్న ఎకానామిక్స్ తెలుగు, ఇంగ్లీష్, సోషియాలజీ, లాంటి కోర్సులకు సంబంధించి కరీంనగర్‌లో కౌన్సెలింగ్ కేంద్రం లేదు. వాటికి కూడా ఎస్‌యూలో అవకాశం ఇస్తే బాగుంటుంది' అని కౌన్సెలింగ్ క్యాంప్ ఇన్‌చార్జి, ఎకానామి క్స్ విభాగాధిపతి డాక్టర్ వరప్రసాద్ అన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వివరించారు.

ఆంధ్రజ్యోతి: యూనివర్సిటీలో ఎన్ని కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు?

వరప్రసాద్: ఈ విద్యా సంవత్సరంలో శాతవాహన యూనివర్సిటీలో ఆరు కోర్సులకు ఎంకాం, ఎమ్మెస్సీ (మ్యాథ్స్, కెమిస్ట్రీ కంప్యూటర్ సైన్స్, బాటనీ,జువాలజీ)లకు మాత్రమే కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థులకు ఇది మంచి అవకాశం.

ఆంధ్రజ్యోతి: రోజుకు ఎంతమంది హాజరవుతున్నారు?

వరప్రసాద్: రోజుకు ఇంతమంది అని ఏమీ లేదు. ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే కౌన్సెలింగ్‌కు ఎంతమంది వచ్చినా వారందరి సర్టిఫికెట్లు పరిశీలించాల్సిందే. మొదటి రోజు 450, రెండో రోజు 650 మంది ఇలా వస్తున్నారు. రాత్రి ఏడు గంటల వరకు కూడా సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. పది మంది వరకు సిబ్బంది విధుల్లో ఉంటున్నారు.

ఆంధ్రజ్యోతి: వీరికి సీట్లు ఎప్పుడు కేటాయిస్తారు?

వరప్రసాద్: జూలై 28 నుంచి అగస్టు 6వ తేదీ వరకు యూనివర్సిటీలో కౌన్సెలింగ్ జరుగుతుంది. అప్పటి వరకు ఎంత మంది సబ్జెక్టుపరంగా వస్తే అంత మందికి కౌన్సెలింగ్ నిర్వహించాల్సిందే. ఎంకాం అభ్యర్థులు ఆగస్టు 1 నుంచి వెబ్ ఆప్షన్ల ద్వారా సీట్లను ఎంపిక చేసుకుంటారు. కౌన్సెలింగ్ పూర్తయిన వారు వెంటనే వెబ్ ఆప్షన్లు ఇచ్చుకుంటారు. వారి మార్కులను బట్టి వారికి కాకతీయ యూనివర్సిటీ అధికారులు సీట్లను కేటాయిస్తారు.

ఆంధ్రజ్యోతి: యూనివర్సిటీలో మీరు నిర్వహించే బాధ్యతలు ఏమిటి?

వరప్రసాద్: యూనివర్సిటీలో నిర్వహించే కౌన్సెలింగ్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొనే విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తాం. మిగతాదంతా కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉంటుంది. ఇక్కడ జరిగినదంతా కాకతీయ యూనివర్సిటీకి నివేదిస్తాం. దాని ద్వారా వారు నిర్ణాయాలు తీసుకుంటారు. కళాశాలల ఎంపిక విద్యార్థులదైతే, సీట్ల కేటాయింపు కేయూ అధికారులు నిర్ణయిస్తారు.

టెక్నాలజీ

వైవిధ్యం జీమెయిల్ ఆప్షన్లు..




- అవగాహన ఉంటే... హ్యాకింగ్‌కు చెక్
- మెళకువలు పాటిస్తే జీమెయిల్ మరింత సురక్షితం

కోరుట్ల: రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతికత కొత్త మార్పులను తెచ్చిపెడుతోంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ మెయిల్స్ వాడకం ఎక్కువైపోంది. ఆఫీసులు, వ్యక్తిగతంగా అని లేకుండా... అన్ని రకాల పనులను జీమెయిల్ ద్వారా చేస్తున్నారు. పాస్‌వర్డ్ ప్రొటెక్షన్‌తో పనిచేసే జీమెయిల్ అకౌంట్‌ను ఇప్పటి వరకు కొంతమంది వినియోగదారులకుఅవగాహన లేకపోవడంతో కొంత మేర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో హ్యాకర్లు ఎప్పటికప్పుడు జీమెయిల్‌ను హ్యాక్ చేస్తున్నారు. అయి తే మెళకువలు పాటిస్తే జీమెయిల్‌ను మరింత సురక్షి తంగా వినియోగించవచ్చు.జీమెయిల్‌లో కొత్తగా వచ్చి న ఆప్షన్లపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం..

పాస్‌వర్డ్ ఎంతో కీలకం...

ప్రతీ జీమెయిల్‌కు ఒక్కో పాస్‌వర్డ్ పెట్టుకోవాలి. ఏ ఒక్క రెండు జీమెయిల్ అకౌంట్లను ఒకే మాదిరి పాస్



వర్డ్‌లతో వినియోగించడం అసాధ్యం. అంటే ఒక అకౌంట్‌కు ఒక పాస్ట్‌వర్డ్ ఉంటుంది. కొందరు జీమెయిల్‌కు క్లిష్టమైన, మరికొందరు సులభమైన, ఇంకొందరు తమ సెల్‌ఫోన్ నంబర్లను పాస్‌వర్డ్‌లుగా సెట్ చేస్తుంటారు. ఇందులో అధిక మొత్తంలో హ్యాకింగ్ కు గురయ్యేవి సెల్‌ఫోన్ నంబర్లతో కూడిన జీమెయిల్ అకౌంట్లు మాత్రమే. పాస్‌వర్డ్‌లను కొంతమేర క్లిష్టమైన విగా ఎంపిక చేసుకోవాలి. ఎంత పెద్ద, క్లిష్టమైన పాస్‌వర్డ్‌లను సెట్ చేసుకున్నప్పటికీ హ్యాకర్లు కొత్తదా రులు వెతుక్కుంటూ మరీ హ్యాకింగ్‌కు పాల్పడు తున్నా రు. అయితే కొన్ని రకాల జీమెయిల్ ఎక్స్‌టెన్షన్ సెట్టింగులు మీ మెయిల్‌కు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తాయి. వాటిపై కొంతమేర అవగాహన కలిగి ఉంటే చాలు. మీ మెయిల్ భద్రంగా ఉన్నట్లే.

మీ అకౌంట్‌ను ఎవరైనా లాగిన్ చేస్తున్నారా..?

ప్రస్తుత రోజుల్లో ఒకరి మెయిల్స్‌ను మరొకరు వినియోగిస్తుండడం సర్వసాధారణమైంది. ఇలాంటి సందర్భాల్లోనే జీమెయిల్ అకౌంట్లు తరచూ హ్యాకింగ్‌కు గురవుతుంటాయి. కాగా కొన్ని ఆప్షన్లను సెట్ చేసుకుంటే ఇలాంటి హ్యాకింగ్‌లకు గురికాకుండా బయటపడవచ్చు. మీ జీమెయిల్ అకౌంట్‌లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు లాగిన్ అవ్వడానికి ప్రయత్నిస్తే మీ సెల్ నంబర్‌కు అలర్ట్ వచ్చే విధంగా సెట్ చేసుకోవచ్చు. దీంతో పాటు మన జీమెయిల్ అకౌంట్‌కు మెసేజ్ సైతంవస్తుంది. ఇందుకు



జీమెయిల్‌లోని 'పాస్‌వర్డ్ అలర్ట్' ఎక్స్‌టెన్షన్‌ను ఆన్ చేసుకుంటే సరిపో తుంది. జీమెయిల్ అకౌంట్ లాగిన్ అయిన తరువాత కుడివైపున కనిపించే సెట్టింగ్ ఆప్షన్‌లో ఈ 'పాస్‌వర్డ్ అలర్ట్'ను మనం సెట్ చేసుకోవచ్చు. దీని ద్వారా మన వ్యక్తిగత జీమెయిల్ అకౌంట్ కొంతమేర సురక్షితంగా ఉంటుంది.

పంపిన మెయిల్స్‌కు పాస్‌వర్డ్ సెట్ చేయండి...

సాధారణంగా మనం నిత్యం ఎన్నో మెయిల్స్ చేస్తుంటారు. అందులో ముఖ్యమైనవి కూడా ఉంటాయి. అంటే మనం పంపించిన వ్యక్తులు కాకుండా ఇతరులు చూడకూడనివి ఉంటాయి. అలాంటి మెయిల్స్ పంపే ముందు పాస్‌వర్డ్ సెట్ చేస్తే... కేవలం మనం పంపించిన వ్యక్తి మాత్రమే ఆ మెయిల్‌ను చూసుకోవచ్చు. ఇందుకు జీమెయిల్‌లోని 'సెక్యూర్ జీమెయిల్' ఆప్షన్ పనిచేస్తుం. ఈ ఆప్షన్ పొందడానికి బ్రౌజర్‌లో ఇన్ స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇన్‌స్టాల్ అయిన తరు వాత కంపోజ్ బటన్ పక్కన ఒక తాళం గుర్తుతో మరో బటన్ యాడ్ అయినట్లు కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే ఎన్‌క్రిప్ట్ చేసి మెయిల్‌ను పంపేఅవకాశముంది. పంపే ముందే దానికి పాస్‌వర్డ్ సెట్ చేసి పంపిస్తాము. అవతలి వ్యక్తి ఆ పాస్‌వర్డ్‌ను చెప్పితే అక్కడి కేవలం ఆ వ్యక్తి మాత్రమే మెయిల్‌ను ఓపెన్ చేసుకునే అవకాశముంది. దీంతో ఇతరులు ఆ మెయిల్స్‌ను చూసే అవకాశం లేకుండా ఉంటుంది.

మీరు మెయిల్ చూశారా..? లేదా ..?


మీకు వచ్చిన మెయిల్స్‌ను మీరు ఎప్పుడు చూశారు..? అనే విషయాన్ని దాన్ని పంపించిన వారు తెలుసుకోవచ్చు. వాళ్ల మెయిల్ ఐడీలకు ట్రాకర్‌ను జోడించుకుంటే ఇది సులభమవుతుంది. అంటే మెయిల్‌లను ఓపెన్ చేయగానేదాన్ని పంపిన వారికి ఆటోమెటిక్‌గా సందేశం వెలుతుంది. మొబైల్స్‌లో మెసేజ్ పంపితే ఎలా డెలివరీ ఆప్షన్ చూపిస్తుం దో.. అదే మాదిరిగా మెయిల్ ట్రాకర్ ద్వారా ఇక్కడ చూపిస్తుంది. ఇందుకు మెయిల్ సెట్టింగ్స్ లోని 'అగ్లి ఈ మెయిల్' ఎక్స్‌టెన్షన్‌ను సెట్ చేసుకుంటే సరిపోతుంది.

వెబ్‌సైట్లను నమ్మొచ్చా లేదా..?

నిత్యం వినియోగించే జీమెయిల్‌కు వందల రకాలకు చెందిన మెయిల్స్ వస్తుంటాయి. అయితే ఇందులో కొన్ని థర్డ్‌పార్టీకి చెందిన మెయిల్స్ ఉంటాయి. మరి కొన్ని హ్యాకర్లు పంపించే మెయిల్స్ ఉంటాయి. ఇందులో కొన్ని మెయిల్స్‌ను క్లిక్ చేస్తే హ్యాకింగ్‌కు గురయ్యే అవకాశాలున్నాయి. మరి అలాంటి మెసేజ్‌లను గుర్తు పట్టడానికి జీమెయిల్‌లో ఒక ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. 'వెబ్ ఆఫ్ ట్రస్ట్' అనే ఆప్షన్ ద్వారా వచ్చే మెయిల్స్‌లో వెబ్‌సైట్‌లను ఫిల్టర్ చేస్తుంది. ఒక్కో మెయిల్‌కు ఒక్కో రేటింగ్ చూపిస్తుంది. ఎక్కువ మొత్తంలో రేటింగ్ వచ్చిన మెయిల్స్ సురక్షితమైనవి, తక్కువ రేటింగ్ వచ్చిన మెయిల్స్ అంత సురక్షితం కానివని అర్థం. ఈ ఆప్షన్ ద్వారా ఇతర మెయిల్స్ జోలికి వెళ్లకుండా జాగ్రత్త పడవచ్చు.

మెయిల్స్‌ను ఫిల్టర్ చేస్తుంది...

ఓపెన్ చేయకుండానే మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయో 'జీమెయిల్ సెండర్ ఐకాన్స్' అను ఎక్స్‌టె



మెసేజ్‌లను ఫిల్టర్ చేస్తున్న ఆప్షన్


న్షన్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకున్న తరువాత మీ ఖాతాలోని ప్రతీ మెయిల్ ముందు సంబంధించిన థంబ్‌మెయిల్‌ను డిస్‌ప్లే చేసుకుంటుంది. థంబ్‌మెయిల్‌లో అది ఏ రకమైన మెసేజో ఇట్టే అర్థమైపోతుంది.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

ఉద్యోగులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

● ఎండీ అబూబాకర్,
ఉద్యోగుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి, జగిత్యాల



ఉద్యోగి వాయిస్

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఇలాంటి బోర్డు ఉంటే ఉద్యోగులు నెలవారీ కొంత సొమ్ము దానిలో పొదుపు చేసుకుని ఎప్పుడు అవసరమైతే అప్పుడు సులువుగా తీసుకుని వాడటానికి వీలుంటుంది. ప్రస్తుతం ఉద్యోగుల సంక్షేమ నిధి ఉన్నా దాని నుంచి ఉద్యోగులకు రుణాలు చాలా స్వల్ప మొత్తాలు కొందరికి మాత్రమే లభిస్తున్నాయి. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి. ఆదాయపు పన్ను పరిమితి పెంచాలి. జిల్లా కేంద్రంలో, మండల కేంద్రాల్లో అద్దె భత్యం 20 శాతం ఇవ్వాలి.

డయల్ యువర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చు

● కలెక్టర్ శరత్

జగిత్యాల టౌన్ : ప్రతి సోమవారం నిర్వహిస్తున్న డయల్ యువర్ కలెక్టర్ కార్య క్రమంకు జిల్లాలోని ప్రజలు తమ సమస్యలను నిర్మోహ మాటంగా ఫోన్‌లో ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ శరత్ అన్నారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో డయల్ యు వర్ కలెక్టర్ కార్య క్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 8 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కు మొరపెటు ్టకున్నారు. గొల్లపల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఆది రాములు అనే వ్యక్తి తన వ్యవసాయ భూమిలో హద్దులు తొలగించాలని బీర్‌పూర్ గ్రామానికి చెందిన నగేష్ అనే వ్యక్తి గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని కలెక్టర్‌కు ఫోన్‌లో విన్నవించు కున్నారు. వెల్గటూర్ మండలం పడ్కల్ గ్రామానికి చెందిన భరత్ అనే వ్యక్తి సాదా బైనామా కోసం దరఖాస్తు చేసు కున్న సమస్య నేటికి పరిష్కారం కాలే దని విన్నవించారు. ఇలా ప్రజలు తమ సమస్యలను డయల్ యువర్ కలె క్టర్ ద్వారా విన్నవించు కున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్యాం ప్రకాశ్, డీఆర్‌డీఏ పీడీ అరుణశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

మల్లాపూర్: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన రాజోజి సౌమ్య(19) అను యువతి సోమవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసు కున్నట్లు ఎస్‌ఐ సతీశ్ తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన సౌమ్య తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. బాధిత యువతి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యువతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

వ్యక్తి మరణానికి కారణమైన ఒకరికి జైలు

కోరుట్ల: రోడ్డు ప్రమాదానికి గురి చేసి ఓ వ్యక్తి మరణానికి కారణమైన నిజామాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన ఎండీ యూసుఫ్ అను వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు కోరుట్ల కోర్టు మెజిస్ట్రేట్ ఏ వెంకటేశ్వర్‌రావు సోమవారం తెలిపారు. 2005 డిసెంబర్ 13న మేడిపల్లి గ్రామశివారులో గ్రామానికి చెందిన చిట్యాల రాజం అను వ్యక్తి ఎండ్ల బండిపై వెళుతుండగా వెనుక నుంచి టవేరా వాహనంలో వచ్చిన నిజా మాబాద్‌కు చెందిన ఎండీ యూసుఫ్ అతివేగంగా ఢీకొనడంతో రాజం మృతి చెందాడు. మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ నేపథ్యంలో సాక్షులను విచారించిన కోరుట్ల కోర్టు మెజిస్ట్రేట్ బాధ్యుడు యూసుఫ్‌కు రెండు సంవత్సరాల జైలు శిక్షను విధించారు.

● వరకట్నం వేధింపుల కేసులో ముగ్గురికి...


మెట్‌పల్లి టౌన్: అదనపు వరకట్నం కోసం వేధించిన ముగ్గురు వ్యక్తు లకు సోమవారం ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధించినట్లు మెట్ పల్లి కోర్టు న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్ తెలిపారు. మల్లాపూర్ మం డ లం వేంపల్లి గ్రామానికి చెందిన సకినెపల్లి నరేశ్, ఆయన కుటుంబ సభ్యు లు భూమక్క, రాజంలపై లక్ష్మీ అను మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఠాణా లో కేసు నమోదు అయింది. విచారణ జరిపిన మెట్‌పల్లి న్యాయమూర్తి అజయ్‌కుమార్ బాధ్యులకు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు.

వృద్ధురాలి మృతదేహం గుర్తింపు

మెట్‌పల్లి టౌన్: పట్టణంలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహాన్ని గుర్తించినట్లు ఎస్‌ఐ అశోక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. కాగా మృతిరాలి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

మాడిపోతున్న సన్న రకం వరిపంట

● వరిపంటను నాశనం చేస్తున్న 'కేస్‌వామ్' కీటకం
● ఆందోళన చెందుతున్న రైతాంగం


వరి పంట ఆకులు ఎండుతున్న దృశ్యం

గొల్లపల్లి : సన్నరకం వరి పంటపై కేస్‌వామ్ కీటకం దాడి చేస్తుండడంతో ఆకులు ఎర్రబడి మాడిపోతున్నాయి. ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి సాగు చేసిన సన్న రకం వరిపంటను ఆదిలోనే కీటకాలు తొలుస్తుండటంతో రైతులు కన్నీళ్లపర్యం తమవుతున్నారు. గొల్లపల్లి మండలంలోని శంక ర్రావుపేట రెవెన్యూ పరిధిలో గ్రామానికి చెందిన గోలి శంకర్, మండలంలోని శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన బండారి గంగారాజం అనే ఇద్దరు రైతులు 21 ఎకరాల్లో జైశ్రీరామ్, హెచ్‌ఎంటీ రకంసాగు చేశారు. వారం రోజుల క్రితం వరకు వరిపంట పచ్చని ఆకులతో కళకళలాడుతున్న క్రమంలో ఆకస్మాత్తుగా వరిఆకులు మాడిపోతూ ఎర్రబడడాన్ని రైతులు గుర్తించారు. కంపెనీ ప్రతి నిధులు పంటను పరిశీలించి 'కేస్‌వామ్' అనే కీట కం పంటను నాశనం చేస్తున్నట్లు గుర్తించారు. వ్యవసాయాధికారులు పంటలను పరిశీలించి నివారణ మార్గాలను తెలుపాలని రైతులు కోరుతున్నారు.

ఆకులు మాడిపోతున్నాయి..



జై శ్రీరామ్ అనే సన్న రకం వరి పంటను 10 ఎకరాల్లో సాగు చేశాను. ఇరవై రోజులవుతుంది వరినాట్లు వేసి. అయితే ఐదు రోజుల నుంచి ఆకులు మాడిపోతున్నాయి. తొలిరోజు కొంత మేర కనిపించిన ఆకులు ఎర్రబడటం రోజురోజుకు పెరుగు తుంది. దీంతో పంట చేతికందివచ్చేనా అనే భయం పట్టుకుంది. పురుగుమం దులను పిచికారి చేయాలని చెప్పింద్రు. దీని పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తాం. - బండారి గంగారాజం, రైతు, శ్రీరాములపల్లె

వర్షాభావంతోనే 'కేస్‌వామ్' తెగుళ్లు : ఏవో కరుణ, గొల్లపల్లి

వర్షాభావంతో పాటు జింక్‌సల్ఫేట్ లోపంతో వరిపంటకు 'కేస్‌వామ్' తెగు ళ్లు ఏర్పడతాయి. దీని నివారణకు ప్రోపినోపాస్ అనే పురుగుమందు పిచి కారి చేయాలి. ఈ తెగుళ్లతో వరిఆకు మాడిపోయి ఎర్రబడి పంటదెబ్బతిం టుంది. రైతులు ఎకరాక 5 మందల మీ.లీ చొప్పున ప్రోపినోపాస్ మందు పిచికారి చేస్తే ఫలితం ఉంటుంది. శంకర్రావుపేట రైతులు తెగుళ్ల విషయంపై మా దృష్టికి తీసుకువచ్చారు.

జగిత్యాలలో మహిళ ఆత్మహత్యాయత్నం

● పోలీసుల వేధింపులే కారణమంటూ బంధువుల ఆరోపణ


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజేశ్వరి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాల జిల్లా కేంద్రా నికి చెందిన భైరి రాజేశ్వరి అనే మహిళ సోమవారం పోలీసులు వేధిస్తున్నారంటూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె ప్రాంతానికి చెందిన భైరి సత్తయ్య-రాజేశ్వరి దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. చిన్న కూతురు శ్రావణి వివాహం కోసం 2007లో ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన కాసారపు రాజయ్య వద్ద రూ.7 లక్షలు అప్పుగా తీసు కుని జంబిగద్దె ప్రాంతంలో ఉన్న తన ఇంటిని మార్టిగేషన్ చేశారు. కొన్నాళ్లకు సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా తన భార్య రాజేశ్వరిని తీసుకున్న డబ్బు లు ఇవ్వాలని రాజయ్య పోలీసులను ఆశ్రయించారు. గత కొన్ని రోజులుగా డబ్బుల విషయంలో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంలో రౌడీ షీటర్లు జోక్యం చేసుకున్నారని ఫిర్యాదు రావడంతో 2017, ఏప్రిల్ మాసంలో రాజేశ్వరితో పాటు మరో 11 మందిపై పోలీస్‌స్టేషన్‌లో కేసులు కూడా నమోద య్యాయి. ఇప్పటికే ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేశా రు. దీనిపై రాజేశ్వరి తరపున న్యాయవాది కేసు కొట్టివే యాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. అయితే కోర్టు కేసును కొట్టివేయకుండా మిగతా వారికి పోలీస్‌స్టేషన్ లో బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టు సూచించింది. పోలీ సులు ఈ కేసు వ్యవహారంపై సోమవారం ఠాణాకు రావాలని పిలిపించారు. దీంతో మనస్థాపం చెందిన రాజేశ్వరి పోలీసులు వేధిస్తున్నారంటూ నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమ నిం చిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అయితే కాసారపు రాజయ్య, టౌన్ సీఐ ప్రకాశ్‌లు బెదిరిస్తున్నారని, అందుకే రాజే శ్వరి నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పా ల్పడిందని వారి పిల్లలు పేర్కొంటు న్నారు. దీనిపై సీఐ ప్రకాశ్‌ను వివరణ కోరగా, తామె వరినీ వేధించలేదని, ఏప్రిల్‌లో 12 మందిపై కేసులు పె ట్టామని, అందులో కొందరిని అరెస్టు చేశామని, మిగతా వారిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు. దీనిపై రాజేశ్వరికి సంబం ధించినవారు హైకోర్టుకు వెళ్లారని, హైకోర్టు కూడా స్టేషన్‌బెయిల్ ఇవ్వాలంటూ ఆదేశాలు ఇచ్చింద న్నారు. దానిపైనే తాము స్టేషన్‌కురమ్మన్నామని, వారి న్యాయ వాది కూడా స్టేషన్‌కు వచ్చి వెళ్లారని పేర్కొన్నారు.

ఉద్యోగాలు ప్రభుత్వం ప్రసాదించే భిక్ష కాదు..

● బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

జగిత్యాల టౌన్ : రాష్ట్రంలో ఉద్యోగాలు ప్రభుత్వం ప్రసాదించే భిక్ష కాదని, నిరు ద్యోగుల హక్కు అని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో బీజేవైఎం జగిత్యాల జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమా వేశా న్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీకాం త్ రెడ్డి హాజరై మాట్లాడారు. స్వరాష్ట్రం సిద్ధిం చాక ఉద్యమ పార్టీగా చెప్పుకునే టీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సాక్షిగా లక్షా 7 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పి, నేటికీ భర్తీ చేయకపోవడం బాధాకరమన్నారు. గ్రూప్-2 పరీక్షల్లో అనేక తప్పిదాలు దొర్లా యని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వ హించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఈర్తి మధుకర్ యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్, నాయకులు వూట్కూరి అశోక్ రెడ్డి, రాగిల్ల సత్యనారాయణ, జలం ధర్ రెడ్డి, నందగిరి గిరిధర్, కరండ్ల మధు కర్, రాజిరెడ్డి, జ్ఞానేశ్వర్, చంద్రశేఖర్, అరుణ్, లవణ్, రాపర్తి రాజు, రాజేందర్, అరవింద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వికలాంగుల వినతి

● స్పందించిన కలెక్టర్
● విద్యాశాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగాలకు ఆదేశాలు


నిలబడి సమస్యను వింటున్న కలెక్టర్

జగిత్యాల టౌన్ : ఉద్యోగ అవకాశాలు కల్పించా లంటూ సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో పలు వురు వికలాంగులు కలెక్టర్ శరత్‌కు దరఖాస్తు చేసు కున్నారు. స్పందించిన కలెక్టర్ శరత్ ప్రజా వాణి దరఖాస్తు స్వీకరిస్తున్న చోటు నుంచి నిలబడి విక లాంగుల సమస్యను విని చలించాడు. వెంటనే విద్యా శాఖ, స్త్రీ, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆ వికలాంగులు కలెక్టర్ శరత్‌కు దండం పెడుతూ ఆనందం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ద్వారకానగర్‌కు చెందిన గట్ల రాజేష్ బీఏ విద్య చదివాడు. రెండు కాళ్లు పని చేయక ఇం టి వద్దనే ఉంటున్నాడు. మూడేళ్ల క్రితం వివాహం కూడా జరిగి ఓ పాప కూడా జన్మించింది. కు టుం బం గడవడం కష్టంగా మారడంతో తన బాధను రాజేష్ కలెక్టర్ శరత్‌కు వెలబోసుకున్నాడు. దీంతో విద్యాశాఖ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశా లలో ఖాళీగా ఉన్న డే వాచ్‌మెన్ పోస్టును ఇవ్వా లంటూ డీఈవో వెంకటేశ్వర్లకు ఆదేశాలు జారీ చేశాడు. అలాగే కొడిమ్యాల మండలం నాచుపెల్లి గ్రామానికి చెందిన రాయనవేణి సత్తయ్య-మంగ అనే దంపతులు ఇద్దరు వికలాంగులు కలెక్టర్ శరత్ వద్దకు వచ్చి ఇద్దరం వికలాంగులం అని ఉపాధి చూపించాలంటూ వేడుకున్నారు. దీంతో కలెక్టర్ ఆ కుటుంబంలో ఒకరికి స్త్రీ, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖలో ఓట్ సోర్సింగ్‌లో ఖాళీగా ఉన్న పోస్టును ఇచ్చేలా చర్యలు చేపడుతామని హామి ఇచ్చారు. అలాగే రాయికల్ మండల కేంద్రానికి చెందిన మ్యాతరి కిరణ్ అనే వికలాంగుడు ట్రై సైకిల్‌కు దరఖాస్తు చేసుకోగా వెంటనే ట్రై సైకిల్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశాడు. అలాగే ధర్మపురి మండలం దొంతాపూర్‌కు చెందిన చేదం పద్మ అనే మాజీ మావోయిస్టుకు రెండు ఎకరాల భూమితో పాటు ఒంటరి మహిళ పింఛన్ ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రజావాణికి వచ్చిన ప్రజలు కలెక్టర్ శరత్ తీసుకున్న నిర్ణయాలతో ఆనందం వ్యక్తం చేశారు.

ఆంధ్రజ్యోతి
4
ధర్మపురి
మంగళవారం 1 ఆగస్టు 2017
ధర్మపురి, బుగ్గారం, పెగడపల్లి, గొల్లపల్లి, మల్యాల, కొడిమ్యాల, వెల్గటూర్

సబ్సిడీ రుణాలకు గడువు పొడిగింపు

కొడిమ్యాల: మండలంలోని ఎస్సీ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాల సబ్సిడీ రుణాలకు ఆగస్టు 15 లోగా దరఖాస్తులు చేసుకోవాలని సోమవారం ఎంపీడీవో రమేష్ కోరారు. మీసేవా కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారుల ఆదాయం లక్షా 50వేల రూపాయల లోపు ఉండాలన్నారు.

ఎల్లంపెల్లి నీటి కోసం నేడు రైతుల ధర్నా

మల్యాల: ఎల్లంపెల్లి ఉప కాలువ ద్వారా మండలంలోని ఐదు చెరువులను నింపడానికి ఉపకాలువను వెంటనే నిర్మించాలనే డిమాండ్‌తో మండలంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో మంగళ వారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు రెడ్డి సంఘం జిల్లా కన్వీనర్ నేరెళ్ల భూమారెడ్డి తెలిపారు.

గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల: మండలంలోని రాంపూర్ గ్రామంలో 14 లక్షల ఈజీఎస్ నిధులతో చేపట్టిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నూతన భవనంలోనే ఏర్పాటు చేసిన మహిళా సంఘ కార్యాలయాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కమటం గంగరాజం, ఎంపీటీసీ పందిరి రజిత, విండో చైర్మన్ అనిల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీహరి రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ మూర్తి, పీఆర్ డీఈ శంకరయ్య, నాయకులు బొట్ల ప్రసాద్, కొల్లూరి గంగాధర్, సామ భాస్కర్ రెడ్డి, బద్దం తిరుపతి రెడ్డి, జంగిలి హన్మంతు, ప్రకాష్ రెడ్డి, సంది రెడ్డి, కొంక నర్సయ్య, కొక్కుల నాగభూషణం, అల్లూరి రాజేశ్వర్


పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రెడ్డి, గాండ్ల వేణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

● అంబేద్కర్ విగ్రహావిష్కరణ..

రాంపూర్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే శోభ ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలను అనుసరించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు మ్యాక లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● టీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ..

ఎమ్మెల్యే బొడిగె సమక్షంలో రాంపూర్ ఎంపీటీసీ పందిరి రజిత శేఖర్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్‌లో చేరారు. రాంపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు రజిత, ఆమె అనుచరులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల ప్రసాద్, సర్పంచ్ గంగరాజం, నాయకులు భూపతి రెడ్డి పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌గా కాటు లచ్చవ్వ ఎన్నిక

వెల్గటూర్: మండలంలోని చెర్లపెల్లి మూడో వార్డు మెంబర్ కాటు లక్ష్మి (లచ్చవ్వ) సోమవారం ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. ఎన్నికల అధికారి శ్రీనివాస్ రావు, ఈవోపీఆర్డీ రాజేశ్వరి ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని లక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి, నాయకులు కాటు రవి, పడిదం మొగిలి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పదవీ విరమణ

మల్యాల: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం సూపరింటెండెంట్ సూర్యానారాయణ శర్మ సోమవారం పదవీ విరమణ పొందారు. ఆలయ ఉద్యోగులు సూర్యానారాయణ సేవలను కొనియాడారు.

సివిల్ రైట్స్ డే

ధర్మపురి: దళితుల పట్ల వివక్ష ప్రదర్శించరాదని ధర్మపురి వైస్ ఎంపీపీ రాజేష్‌కుమార్ అన్నారు. సివిల్ రైట్స్ డే పురస్కరించుకుని ధర్మపురిలో సోమవారం అధికారులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యమ్మ, ఆర్ఐ రంగారావు, వీఆర్వో స్వామి, కార్యదర్శి మల్లేశం, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ రామయ్య, దళిత నేతలు రాజమల్లయ్య, మల్లయ్య, రాజనర్సు, గంగ పోశమ్మ పాల్గొన్నారు.

గొల్లపల్లిలో..

కుల వివక్ష అనే మహామ్మారిని సమాజం నుంచి కూకటివేళ్లతో పెకలించాలని ఎంపీపీ సత్తవ్వహన్మాండ్లు పిలుపునిచ్చారు. సోమవారం దట్నూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించగా ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మురళీధర రావు, ఆర్ఐ మహిపాల్, నాయకులు రమేష్, గంగాధర్, ధర్మపురి, నాగేష్, పాల్గొన్నారు.

పెగడపల్లిలో..

అంటరానితనమనే జాడ్యాన్ని కూకటివేళ్ళతో రూపుమాపాలని ఎంపీపీ సత్తయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని దళిత కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాముల రాజు, తహసిల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఏఎస్ఐ పోచయ్య, ఆర్ఐ ఆంజనేయులు, వీఆర్వో రమేశ్, కార్యదర్శి చారి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కొడిమ్యాల: నల్లగొండ గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజాము నుంచి పోలీసులు వాహనాలను తనిఖీ చేసారు. నేరెళ్ళ బాధితుల పరామర్శకు జిల్లా నుంచి వాహనాలలో వెళ్లుతారన్న అనుమానంతో ప్రతి వాహనాన్ని తనిఖీ చేసారు. మల్యాల సీఐ కృపాకర్ ఆధ్వర్యంలో కొడిమ్యాల,మల్యాల,పెగడపెల్లి ఎ స్సైలు కిరణ్‌కుమార్,రవి,వెంకట్‌రెడ్డిపాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి మోక్షం


సబ్ స్టేషన్‌కు మార్కింగ్ ఇస్తున్న విద్యుత్ అధికారులు

వెల్గటూర్: మండలంలోని ముత్తునూర్ గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. సోమవారం విద్యుత్ అధికారులు సబ్ స్టేషన్ నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు. కొద్ది కాలంగా సబ్ స్టేషన్ నిర్మాణంకు స్థలం ఎంపిక విషయంలో తాత్సారం జరిగింది. ఐకేపీ కొనుగోలు కేంద్రం స్థలం వద్ద సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని విద్యుత్ అధికారులు ప్రతిపాదించారు. దీనికి ఐకేపీ నిర్వాహకులు అభ్యంతరం తెలిపారు. దగ్గరలోని గుట్ట ప్రాంతంలో నిర్మించాలనే ప్రతిపాదనలను విద్యుత్ అధికారులు ఒప్పుకోలేదు. సబ్ స్టేషన్ వేరే గ్రామానికి తరలి పోతుందని తెలిసి, చివరికి ఐకేపీ నిర్వాహకులు కొనుగోలు కేంద్రం స్థలంలో సబ్ స్టేషన్ నిర్మాణంకు అంగీకరించారు. ఈ మేరకు విద్యుత్ అధికారులకు ఒప్పంద పత్రం అందజేశారు. అందరి సమక్షంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి ముగ్గు పోశారు. కార్యక్రమంలో సర్పంచ్ జయ రమేష్, ఎంపీటీసీ భాగ్య, డీఈ సివిల్ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ వర ప్రసాద్, ఏఈ సంపత్ కుమార్, మాజీ ఎంపీటీసీ చిన్నయ్య, ఐకేపీ నిర్వాహకులు పద్మ, సుశీల, సుమలత, సత్తవ్వ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ధర్మపురి: ధర్మపురి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటను తహసీల్దార్ నవీన్‌కుమార్ సోమవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు అందించే భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం అందించాలని ఆయన సూచించారు. ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు తెలిపారు. ఆయన వెంట ఎంఈవో రాజమహేందర్‌రెడ్డి, ఆర్ఐ రంగారావు, వీఆర్వో స్వామి తదితరులు పాల్గొన్నారు.


వంటను పరిశీలిస్తున్న తహసీల్దార్ నవీన్‌కుమార్

గురుకుల పాఠశాలలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

● ప్రిన్సిపాల్ బదిలీ

● విధుల నుంచి స్టాఫ్ నర్సు తొలగింపు

ధర్మపురి: విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మగ్గిడి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇక్రా కౌసర్‌పై బదిలీ వేటు పడింది. స్టాఫ్ నర్సు స్వర్ణలతను విధుల నుంచి తొలగించారు. జిల్లా కలెక్టర్ శరత్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదు మేరకు మండలంలోని మగ్గిడి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను జగిత్యాల ఆర్‌డీవో, డీఎండబ్ల్యూవో డాక్టర్ నరేందర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని రికార్డులు పరిశీలించారు. ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను పిలిచి విద్యాబోధన, పని తీరు, విద్యార్థులకు అందిస్తున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్, సిబ్బంది పనితీరుపై విచారణ జరిపారు. విధుల పట్ల ప్రిన్సిపాల్, స్టాఫ్ నర్సు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గుర్తించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఇక్రా కౌసర్‌ను వెంటనే మెట్‌పల్లి మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలకు బదిలీ చేశారు. స్టాఫ్ నర్సు స్వర్ణలతను విధుల నుంచి తొలగించారు. మగ్గిడి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలకు జగిత్యాల మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణచారిని ఇన్ ఛార్జ్‌గా నియమించారు. తహసీల్దార్ నవీన్ కుమార్, మైనార్టీ విభాగం సూపరింటెండెంట్ మహ్మద్‌అలీ అప్తర్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాప్‌ను తనిఖీ

వెల్గటూర్: మండల కేంద్రంలోని క్రిష్ణసాయి ఫర్టిలైజర్, పెప్టిసైడ్ అండ్ సీడ్స్ షాప్‌ను సోమవారం ఏవో స త్యం, ఏఈవో రాకేష్ తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేని పురుగు మందులు, స్టాక్ రిజిస్టర్‌లో నమోదు లేకుండా అమ్మకాలు జరుపుతున్నట్లు తేలింది. 1,51,704 విలువ చేసే స్టాకు అమ్మకం నిలిపివేతకు ఆదేశాలు జారీ చేశారు.

పేకాట రాయుల కోర్టుకు సరెండర్

వెల్గటూర్: చెగ్యాం గ్రామంలో గత నెల 29న పేకాట ఆడుతూ పట్టుబడ్డ ఎనిమిది మంది పేకాట రాయులను సోమవారం కోర్టుకు సరెండర్ చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్ రావు తెలిపారు. కానుగంటి తిరుపతి, రంగు పున్నం, దన్‌శెట్టి తిరుపతి, గంధం గణేష్, గంధం అంజి, కోల లచ్చయ్య, దావతి శ్రీనివాస్, గంధం లక్ష్మిరాజంలను కోర్టుకు సరెండర్ చేసినట్లు పేర్కొన్నారు.

ప్రజావాణికి పలు రకాల దరఖాస్తులు

కొడిమ్యాల: రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఐదు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రవీందర్ రావు తెలిపారు. కొడిమ్యాల గ్రామానికి చెందిన వడ్లకొండ సాయి ప్రసాద్ అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తును తహసీల్దార్‌కు అందించారు. ప్రజావాణిలో ఎంపీడీవో రమేష్, ఏవో జ్యోతి ఏపీఎం రజిత, అధికారులు పాల్గొన్నారు.

ధర్మపురిలో..

తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ నవీన్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఏవో జ్యోతిర్మయి, డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, ఏపీఎం రమాదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ వివేకానంద, ఏపీవో తిరుపతిరావు, ఎంఈవో రాజమహేందర్‌రెడ్డి, ఆర్ఐ రంగారావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, ఎంసీవో అల్లె రాజేశం, వీర్వోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆ పాఠశాలల వివరాలు పంపండి

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

మల్యాల: పదిలోపు విద్యార్థులు కలిగి ఉన్న పాఠశాలల వివరాలు వెంటనే పంపించాలంటూ జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు ఎంఈవో రాఘవరెడ్డిని ఆదేశించారు. సోమవారం ఆంధ్రజ్యోతిలో ముగ్గురికొకరు..అనే శీర్షికతో కథనం రాగా డీఈవో దీనిపై నివేదిక పంపాలని, మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల పాఠశాలకు సంబంధించిన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. దీంతో వెంటనే నివేదిక రూపొందించి ఉపాధ్యాయులకు సమీప పాఠశాల సర్దుబాటు వివరాలను డీఈవో కార్యాలయానికి పంపించారు.

ధర్మపురి ఎక్సైజ్ ఇన్‌ఛార్జ్ సీఐ పదవీ విరమణ

ధర్మపురి: ధర్మపురి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇఛార్జ్ సీఐ కరుణాకర్ పదవీ విరమణ సందర్భంగా సోమవారం వీడ్కోలు సమావేశం జరిగింది. సీఐ కరుణా కర్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ రాజేందర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జగిత్యాల, మెట్‌పల్లి, నేలకొండపల్లి, ఎన్‌ఫోర్సుమెంట్ సీఐలు ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, రామస్వామి, రాజేందర్‌రెడ్డి, రిటైర్డ్ సీఐ అశోక్, ఎస్ఐ గజేందర్, జిల్లా ఎక్సైజ్ అధికారులు, పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాలి

వెల్గటూర్: గత ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసిన వారు ఎన్నికల ఖర్చు వివరాలు నేడు సమర్పించాలని ఎంపీడీవో పురుషోత్తం రావు తెలిపారు. ఖర్చు వివరాలు సమర్పించని వారిని రాబోయే సాధారణ ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందని హెచ్చరించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ పాలన పై నిరసన

ధర్మపురి: టీఆర్ఎస్ ప్రభుత్వ పాలన పట్ల అంబేడ్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నేతలు ముఖాలకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. నేరెళ్లలో జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లారు. సభకు తరలి వెళ్లుతున్న వాహనాలను ఎస్ఐ రామక్రిష్ణ తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాగౌడ్, నేరెళ్ల ఎంపీటీసీ మల్లేశం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి గణేష్, మండల అధ్యక్షులు ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ఉమ, నేతలు రఫియొద్దీన్, సత్యనారాయణ, నారాయణ, రమేష్ భువనేశ్వర్, తిరుపతి పాల్గొన్నారు.

యువతతోనే హరితహారం విజయవంతం

గొల్లపల్లి: తెలంగాణకు హరితహారం పథకం యువత భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని, యువత విరివిగా మొక్కలను నాటడమే కాకుండా ప్రజలతో మొక్కలు నాటించాలని డీఆర్‌వో, జిల్లా యువజన, క్రీడా అధికారి శ్యామ్ ప్రకాశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిద్దార్థ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు. అంతకుముందు సిద్దార్థ కళాశాల విద్యార్థులు హరితహారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్తవ్వహన్మాండ్లు, ఎంపీడీవో న ర్సయ్య, ఏపీవో అనిల్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, నారాయణ, దుర్గం కుమార్, జిల్లా యువజన సంఘా ల నాయకుడు కొమ్ము శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు స్థాయిని తెలుసుకుని మాట్లాడాలి

గొల్లపల్లి: స్థానిక బీజేపీ నాయకులు తమ స్థాయిని తెలుసుకుని మాట్లాడాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లాల రవీంధర్ రెడ్డి హితవు పలికారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్‌ను, టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చౌకబారు విమర్శలు చేయటం ద్వారా తమ ఉనికిని కాపాడుకోవాలని భ్రమపడుతున్నారని ఎద్దేవా చేశారు. అవగాహన రాహిత్యంతో మాట్లాడే మాటలను ప్రజలు నమ్మరని, మరోసారి పత్రికాముఖంగా చౌకబారు విమర్శలకు దిగితే ఖబర్ధారని హెచ్చరించారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

● న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్



మాట్లాడుతున్న న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్

మెట్‌పల్లి: విద్యార్థులు దురలవాట్లకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని మెట్‌పల్లి కోర్టు న్యాయమూర్తి అజయ్‌కుమార్ జాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలోనే మనిషి యొక్క భవిష్యత్తు నిర్ణయించబడుతుందని, మంచి అలవాట్లను నేర్చుకోవాలని సూచించారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బక్రూరి రమేశ్, న్యాయవాదులు కటుకం వేణుగోపాల్, మగ్గిడి వెంకటనర్సయ్య, కొండ ప్రవీణ్‌కుమార్, కోటగిరి వెంకటస్వామి, నేరేళ్ల శ్రీదర్, వలియోద్దిన్, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి, రాజారాం, భానుమూర్తి, జగన్, ప్రధానోపాధ్యాయులు తాజోద్దిన్, గ్రామ సర్పంచ్ బలరాం మూర్తి, వైస్‌ఎంపీపీ సురేశ్, ఉప సర్పంచ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

‘శ్రీ సత్య’లో హరితహారం



మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

మెట్‌పల్లి టౌన్: పట్టణంలోని మిషన్ ఆసుపత్రి సమీపంలో గల శ్రీ సత్య వొకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. హరితహారం మూడో విడత కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సి పాల్ గద్దె తిరుపతి, అధ్యాపకులు వాల్గొట్ నవీన్, పర్రె చందు, పాలెపు లక్ష్మణ్, ద్విజేంద్ర నాథ్, రత్నాకర్, శ్వేత, మానస, మహేశ్వరి, రమాదేవి పాల్గొన్నారు.

బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి

మెట్‌పల్లి టౌన్: బీసీలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ బీసీ యువజన సంక్షేమ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. బీసీలు ఐక్యమత్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు.

కనకసోమేశ్వర గర్భాలయంలోకి పాము

మల్లాపూర్: మండల కేంద్రం శివారులోని గుట్టపై గల కనక సోమేశ్వర ఆలయానికి సోమవారం సూర్యోదయాన ఓ పాము ప్రవేశించింది. శ్రావణ రెండో సోమవారం కావడం వల్ల భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి స్వామి వారి దర్శనానికి వచ్చారు. సుమారు ఉదయం ఆరు గంటల ప్రాంతంలో తాడిజెర్రుగా పిలవబడే ఓ పాము ఆకస్మత్తుగా గర్భాలయంలోకి ప్రవేశించింది. శివ లింగం చుట్టూ కొద్ది సేపు తిరిగింది. సుమారు గంట పాటు సంబంధిత పాము గర్భాలయంలోనే గడిపింది. భక్తులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ పాము గర్భాలయంలో చొచ్చుకొని రావడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఆ దృశ్యాన్ని ఓ భక్తుడు తన సెల్ కెమెరాలో బందించాడు. ప్రస్తుతం ఆ దృశ్యం సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది.

ట్రస్టు కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఇబ్రహీంపట్నం: మెట్‌పల్లి ఎడ్మల లక్ష్మారెడ్డి ట్రస్టు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. మండలంలోని బండలింగాపూర్ గ్రామశివారులో గల గండిహనుమాన్ ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో అధ్యక్షునిగా వేముల ప్రభాకర్, డైరెక్టర్లుగా అరిసె లింగవ్వ, బీమనాతి సత్యానారాయణ, కట్ల మల్లేశ్, ఇరుకుల రంగయ్య, గుండేటి ప్రభాకర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

లబ్ధిదారుల సంతకాలు విధిగా తీసుకోవాలి

మల్లాపూర్: లబ్దిదారుల సంతకాలను విధిగా తీసుకొని పౌష్టికాహారాన్ని అందించాలని సామాజిక తనిఖీ అధికారులు అంగన్వాడి టీచర్లకు సూచించారు. సోమవారం మల్లాపూర్, రేగుంటలలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి గ్రామసభ జరిపారు. మల్లాపూర్‌లో నాలుగు కేంద్రాల్లో 114 మంది లబ్దిదారులను విచారించారు. రేగుంటలో 94 మంది లబ్దిదారులను గుర్తించి సంతకాలను సేకరించారు. సంబంధిత రికార్డులను పరిశీలించి నిలువ చేసిన సరుకులను లెక్కించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. తనిఖీలో ఐసీడీఎస్ సీడీపీఓ తిరుమల దేవీ, సూపర్‌వైజర్ షైనీ, సర్పంచ్ రాజారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, తనిఖీ అధికారులు తదితరులున్నారు.

బంగారు తెలంగాణ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

మెట్‌పల్లి: బంగారు తెలంగాణ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర సహాయ కార్య దర్శి మెడిచెల్మల నాని అన్నారు. సోమవారం పట్టణ శివారు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఆర్‌ఎస్‌వీ విద్యార్థి విభా గం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంగడి పురు షోత్తం, బత్తుల భరత్, సోమిడిరఘు, నరేశ్, అంబల్ల హరీశ్ పాల్గొన్నారు.

● ఇబ్రహీంపట్నం మండలంలో...

ఇబ్రహీంపట్నం: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ఆదర్శ పాఠశాలలో సోమవారం టీఆర్ ఎస్‌వీ నాయకులు సభ్యత్వ నమోదును నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులచే సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర జాయిం ట్ సెక్రటరి మెడిచెల్మల నాని, నాయకులు భరత్, అంగడి పురుషోత్తం, సంగెం సాగర్, రఘు, నరేశ్, హరీశ్, చిన్న, సృజన్, అఖిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజావాణితో సమస్యల సత్వర పరిష్కారం

● మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ



దరఖాస్తులను స్వీకరిస్తున్న ముషారఫ్ అలీ

మెట్‌పల్లి టౌన్: ప్రజావాణితో సమస్యల సత్వర పరిష్కారం సాధ్యవముతుందని మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ అన్నారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ పలువురి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, పెన్షన్లతో పాటు వివిధ సమస్యలపై మొత్తం 24 దరఖాస్తులను స్వీకరించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై పరిశీలన జరిపి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజావాణిన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.

గురుకుల పాఠశాల తనిఖీ

మెట్‌పల్లి టౌన్: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సోమవారం జగిత్యాల ఆర్డీఓ, డిస్ట్రిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నరేందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజన సౌకర్యాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను తీసుకొని ప్రిన్సిపాల్‌ను జగిత్యాల కార్యాలయానికి రావాలని ఆదేశాలు జారీ చేశారు.

హరితహారం పనుల పరిశీలన

ఇబ్రహీంపట్నం: మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో గల అంజన్న గుట్ట వద్ద జరుగుతున్న హరితహారం పనులను సోమవారం ఏపీడీ సుందర వరదరాజన్ పరిశీలించారు. నాటిన మొక్కల చుట్టూ ఒక మీటర్ పాదులు తీయించి మొక్కలను పరిరక్షించాలని సూచించారు. అనంతరం కేశాపూర్, ఎర్ధండి గ్రామాల్లో పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యో గులు పాల్గొన్నారు.

జాగృతి విద్యార్థి విభాగం బలోపేతానికి ప్రత్యేక కృషి

- జిల్లా అధ్యక్షుడు కొండ యుగేందర్



కండువా కప్పి అభినందిస్తున్న జిల్లా అధ్యక్షుడు యుగేందర్

మెట్‌పల్లి: తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మరింత బలోపేతం కావడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కొండ యుగేందర్ అన్నారు. సోమవారం మండ లంలోని జగ్గసాగర్ గ్రామంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీ కన్వినర్‌గా బొమ్మెన రవితేజ, కో కన్వినర్‌గా రఘులను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను పంపిణీ చేశారు. వీరిరువురికి కండువాలను కప్పి అభినం దించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యుగేందర్ మాటాడారు. గ్రామ గ్రామాన జాగృతి విద్యార్థి విభాగం బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

మెట్‌పల్లి: పట్టణంలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధి ప్రత్యేక కృషి చేస్తామని మెట్‌పల్లి అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోట గంగాధర్ అన్నారు. సోమవారం పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో అభివృద్ధి కమిటీ తొలి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలు అంశాలపె చర్చించారు. ఈకార్యక్రమంలో నాయకులు భరత్, రమేశ్, నారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం: మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ పనులను సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. నూతన భవన నిర్మాణానానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామి ప థకం కింద రూ. 13 లక్షలు వెచ్చించగా సంబంధిత పనులకు సం బంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ జంగ గంగస్వామి, ఎంపీపీ తేలు లక్ష్మీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కందరి లక్ష్మీ, ఉప స ర్పంచ్ జంగిటి రాజేందర్, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు గోక తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గోపు మురళీ, కందరి ప్రతాప్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు కొలి ఎల్లారెడ్డి, గ్రామపంచాయతీ ఈఓ చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ మధు, గ్రామ పంచా య తీ వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చికెన్ ధర ఢమాల్

- శ్రావణ మాసం ఎఫెక్ట్
- రూ.120కి
  పడిపోయిన చికెన్ ధర


చికెన్ సెంటర్‌లోని కోళ్లు



రూ.120కి కిలో బోర్డు

జగిత్యాల టౌన్: శ్రావణ మాసం ఎఫెక్ట్ చికెన్ ధరలపై పడింది. జిల్లాలో ఒక్కసారిగా చికెన్ ధర తగ్గింది. జిల్లాలోని మెట్‌పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్, జగిత్యాల పట్టణ ప్రాంతాల్లో కిలో చికెన్ ధర రూ.240 నుంచి రూ.120కి తగ్గింది. శ్రావణ మాసం ప్రారంభం కావడంతోనే ధరలు తగ్గాయని చికెన్ సెంటర్ల నిర్వాహకులు వాపోతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు గ్రామాల్లోనూ చికెన్ ధర తగ్గిందని వినియోగదారులు పేర్కొంటున్నారు. చికెన్ ధర తగ్గినా కొందరు ఇప్పటికీ ఎక్కువ ధరకే విక్రయిస్తూ వినియోగదారుల జేబులకు చిల్లు పెడుతున్నారు. జూన్‌లో చికెన్ ధర రూ.240 ఉండగా రోజు రోజుకు రూ.5 నుంచి రూ.10 మధ్య ధర తగ్గుతుందని చికెన్ సెంటర్ల నిర్వాహకులు పేర్కొంటున్నారు. జూలై మొదటి వారంలో రూ.200 నుంచి 180కి ధర పడిపోయింది. చివరి వారంలో ఏకంగా రూ.120కి తగ్గింది. ఆగస్టు మాసంలో కిలో చికెన్ ధర రూ.100లోగా తగ్గవచ్చని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కోళ్ల ఫారాల్లో రేటునుబట్టి చికెన్ వ్యాపారులు ధరలను తగ్గిస్తూ విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో స్కిన్‌లెస్ చికెన్‌కు రూ.120-140, స్కిన్‌తో కిలోకు రూ.120కి విక్రయిస్తున్నారు.

శ్రావణ మాసంలో..

-మధుసూదన్,
చికెన్ దుకాణం నిర్వాహకుడు.



శ్రావణ మాసం రావడంతోనే చికెన్ ధరలు తగ్గాయి. రోజుకు రూ.5 నుంచి రూ.10 చొప్పున చికెన్ ధర తగ్గుతూ వస్తుంది. జూన్‌లో రూ.240, జూలైలో రూ.180 నుంచి ధరల నుంచి ప్రస్తుతం రూ.120కి పడిపోయాయి. .

నిర్వహణ భయంగా ఉంది..

-రమేష్, కోళ్ల ఫారం
నిర్వాహకుడు,గోవిందారం



శ్రావణ మాసం కావడంతో కోళ్ల రేట్లు ఒక్కసారిగా పడిపో యాయి. కిలో రూ.110 ఉన్న కోడి రేటు ప్రస్తుతం రూ.60 నుంచి రూ.56 ధర వస్తుంది. నిర్వహణ భయంగా మారింది.

బాధిత కుటుంబానికి పరామర్శ

బీర్‌పూర్: వేరువేరు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను జగిత్యాల టీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం పరామర్శించారు. బీర్‌పూర్ మండలంలోని చిత్రవేణి గూడానికి చెందిన చిక్రం మధుబాయి అనారోగ్యంతో మృతి చెందింది. ఇటీవల బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన సముద్రాల జగన్ విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు.టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారపాక రమేష్, శాఖపురపు నర్సయ్య, శేఖర్, రాజన్న పాల్గొన్నారు.

తిప్పన్నపేటలో హరితదళం కమిటీ సమావేశం

జగిత్యాల రూరల్: జగిత్యాల మండలం తిప్పన్నపేటలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో హరితదళం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరితహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు మొక్కలను నాటాలని, నాటిన వారు సంరక్షణ బాధ్యత చేపట్టాలని సూచించారు. మొక్కల పెంపకంతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని పేర్కొన్నారు. గంగం మహేష్, ఉప సర్పంచ్ సతీష్, కార్యదర్శి నిరంజన్, ఏఈవో ప్రశాంత్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కారోబార్లు రమేష్, లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి బస్సును పొలాస మీదుగా నడపాలి

జగిత్యాల రూరల్: మండలం తిప్పన్నపేట, అనంతారం మీదుగా వెళ్తున్న అర్వపల్లి బస్సును తిమ్మాపూర్, పొలాస మీదుగా నడపాలని సోమవారం గ్రామస్థులు జగిత్యాల డిపో మేనేజర్ హన్మంత రావుకు వినతి పత్రం అందజేశారు. పొలాస మీదుగా బస్సును నడిపితే ప్రయాణికులకు సౌకర్య వంతంగా ఉంటుందని పేర్కొన్నారు. గతంలో పది సార్లు బస్సు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం రెండు సార్లకు కుదించారని తెలిపారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి

జగిత్యాల అర్బన్: ప్రతీ విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని ట్రైనర్ అందె వంశీకృష్ణ సూచించారు. జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఓరుగంటి రమణ రావు ఆధ్వర్యంలో స్లింటింగ్ గ్లోబల్ కంపెనీ పర్యవేక్షణలో విద్యార్థులకు సోమవారం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. చిత్తారి మధుకర్, సోయేల్, రాజేశ్వర్ రావు, లెక్చరర్లు మాధవి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

చలో సిరిసిల్లకు తరలిన కాంగ్రెస్ నాయకులు


జగిత్యాల నుంచి సిరిసిల్ల సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల టౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం నిర్వహించిన చలో సిరిసిల్ల సభకు జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నివాసం నుంచి తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. బల్దియా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ విజయలక్ష్మిదేవేందర్ రెడ్డి, సిరాజొద్దీన్ మన్సూర్, వైస్ ఎంపీపీ గంగం మహేష్, నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, తోపారపు లావణ్య, గర్వందుల నరేష్ గౌడ్, ముఖేష్ కన్నా, రియాజ్, అల్లాల రమేష్ రావు, పులి రాము, ధర రమేష్ బాబు, రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

రాయికల్: సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటన బాధితులకు సంఘీభావంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన చలో సిరిసిల్ల బహిరంగ సభకు రాయికల్ కాంగ్రెస్ నేతలు తరలివెళ్లారు. జడ్పీటీసీ గోపి మాధవిరాజరెడ్డి, నాయకులు గుర్రం మహేందర్ గౌడ్, జకిలేటి హరీష్ రావు, ఎద్దండి దివాకర్, కొయ్యడి మహిపాల్, ముబీన్, రాజేష్, మున్ను, వేల్పుల ప్రవీణ్, బాపురపు నర్సయ్య తదితరులు ఉన్నారు.

పెండింగ్‌లో ఉపకార వేతనాలు విడుదల చేయాలని వినతి

జగిత్యాల టౌన్: ఇంటర్మీడియట్ విద్యార్థులకు చెల్లించాల్సిన ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ 2015-16, 2016-17 విద్యా సంవత్సరానికి చెందిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సోమవారం తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ శరత్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని, సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాయని కలెక్టర్‌కు వివరించినట్లు పేర్కొన్నారు. టీపీఎస్ఎంఏ జిల్లా అధ్యక్షుడు మ్యాన మహేష్, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్‌లు భళ్లమూడి రాంప్రసాద్ శర్మ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రాజేందర్ శర్మ పాల్గొన్నారు.



పొలస్తేశ్వర ఆలయంలో మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న సభ్యులు

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని పొలస్తేశ్వర ఆలయంలో హరితహారంలో భాగంగా భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించాలని పేర్కొన్నారు. మొక్కలు పెంచడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పర్యావరణం పచ్చగా మారుతుందని అన్నారు. ఇంటింటికీ 10 మొక్కలు నాటాలని, సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర నరేష్, వీఆర్‌వో కాంతయ్య, కార్యదర్శి విజయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ కోండ్ర రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బోరు బావుల నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్‌లో పెరుక సంఘ భవనం వద్ద బోర్‌వెల్ నిర్మాణానికి రూ.50 వేలు, ముదిరాజ్ సంఘ భవనం వద్ద బోర్‌వెల్ నిర్మాణం కోసం సీడీపీ నిధులు రూ.50 వేలు మంజూరయ్యాయి. సోమవారం హబ్సీపూర్‌లో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్ సంఘం భవనాల వద్ద పూజ చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రౌతు గంగాధర్, నాయకులు హనుమాన్ రెడ్డి, సత్యనారాయణ రావు, రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, బాల ముకుందం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజు, చంద్రయ్య పాల్గొన్నారు.

మూడో రోజుకు ఎమ్మార్పీఎస్ దీక్షలు


దీక్షలో కూర్చున్న నాయకులు

జగిత్యాల టౌన్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. మూడవ రోజు రిలే నిరాహార దీక్షలకు వైఎస్ఆర్‌సీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో ధరూర్ రాజేందర్, బెజ్జంకి సతీష్, దూమాల గంగాధర్, నక్క సతీష్, మారంపెల్లి రాజేందర్, ఎడ్ల సాగర్, భోనగిరి గంగయ్య, సతీష్, మహేష్, రాజేష్, రాహుల్, రాజేష్, లక్ష్మణ్, గజ్జెల రాజు తదితరులు పాల్గొన్నారు.

చింతకుంటలో హరితహారం

కథలాపూర్: మండలంలోని చింతకుంటలో సోమవారం వైఎంసీఏ యూత్ సభ్యులు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఎంపీటీసీ బొడ్డు మేఘన - బాలు 15 ట్రీగార్డులు విరాళంగా అందించారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించి హరిత హారం విజయవంతం చేయాలని కోరారు. యూత్‌సభ్యులు మొక్కలు పెంచే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని ఎంపీటీసీ కోరారు.

ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలి...

కోరుట్లరూరల్: సాక్షర భారత్‌లో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడానికి గ్రామ కోఆర్డినేటర్లు కృషి చేయాలని ఎంపీడీఓ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ సమావేశమందిరంలో సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరజ్యోతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సర్వే పూర్తి కాగా వివరాలను సేకరించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అక్షరజ్యోతి కార్యక్రమానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ప్రసాద్, అన్ని గ్రామాల కార్యదర్శులు, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే వ్యాధుల నివారణ సాధ్యం...

కోరుట్ల: అప్రమత్తతతోనే వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని వైద్యులు సురేందర్‌కుమార్, సుధారాణిలు పేర్కొన్నారు. సోమవారం పట్టనంలోని లిటిల్ జీనియస్ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వివరించారు. తట్టు, రుబెల్లా అను ప్రాణాంతక వ్యాధిని పారద్రోలడానికి భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. తొమ్మిది నెలల వయస్సు గల పిల్లల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు వ్యాక్సినేషన్‌ను తప్పకుండా వేయించాలని సూచించారు. ప్రతీ ఒక్కరికి వేయించే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ధనుంజయ్, పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, వినోద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వర్ణకారులు అన్ని రంగాల్లో రాణించాలి...

- సంఘ జిల్లా అధ్యక్షుడు రంగు రాజయ్య

కోరుట్ల: స్వర్ణకారులు అన్ని రంగాల్లో మరింత రాణించాల్సిన అవసరముందని జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రంగు రాజయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో సంఘ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా సంఘ జిల్లా ఉపాధ్యక్షుడిగా వెగ్యారపు వెంకటాద్రి, మండ లోజు శ్రీనివాస్, సహయ కార్యదర్శులుగా వెగ్యారపు చంద్రశేఖర్, ఉరుమండ్ల నరేశ్‌లను నియామకం చేసినట్లు ప్రక టించారు. ఈ మేరకు నాయకులకు నియామక పత్రాలను పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దురిశెట్టి సత్యనా రాయణ, బెజ్జారపు భాస్కర్, పొలాస శేఖర్, తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, ఎల్లేశ్వర్ ప్రకాశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

వానలు కురవాలని పూజలు...

కథలాపూర్: వరుణ దేవుడా కరుణించూ... వానలు పుష్కలంగా కురిపించూ అంటూ మండలంలోని ఇప్పపల్లి, బొమ్మెన, చింతకుంట గ్రామాల్లో రైతులు, గ్రామస్థులు ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు

కోరుట్ల: అణగారిన వర్గాలను కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు తప్పవని కోరుట్ల తహసీల్దార్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా దళితులతో ఆయన మాట్లాడారు. కుల వివక్షకు పాల్పడితే ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేయాలని, పరిశీలన జరిపి బాధ్యులపై చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, చిట్యాల భూమయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్‌పల్లి లక్ష్మణ్, నాయకులు పేట భాస్కర్, మాల, మాదిగ సంఘ నాయకులు గోరుమంతుల సత్తయ్య, చిట్యాల సాయికృష్ణతో పాటు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

● కథలాపూర్ మండలంలో...

కథలాపూర్: దళితులను అంటరాని వారిగా చూస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ మధు పేర్కొ న్నారు. సోమవారం మండలంలోని సిరికొండలో ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్‌డే నిర్వహించారు. రాజ్యాంగం ప్రకారం అందరూ సమానమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆనందరావు, హెచ్‌ఎం నరేశ్, వీఆర్వో నర్సయ్య, బత్తుల నరేశ్, దళితులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా పశువైద్యశాలలు

● సిబ్బంది కొరతతో అందని వైద్యం

● ఇబ్బందులు పడుతున్న రైతులు

కథలాపూర్: పల్లెల్లో పశువులకు సకాలంలో పశువైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో నిర్మించిన పశు వైద్యశాలలు నిరుపయోగంగా మారాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి లక్షణంగా వదిలివేయడంతో లక్ష్యం నెరవేరడం లేదు. సిబ్బందిని నియమించక పోవడంతో భవనాలు వృథాగా మిగిలిపోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. మండలంలోని అంబారిపేట, కథలాపూర్, సిరికొండ గ్రామాల్లో పశువైద్యశాలలు ఉన్నాయి. అయితే పశువులకు రోగాలు సోకిన సమయంలో దూరంగా ఉన్న పశువైద్యశాలలకు పశువులను తీసుకురావాల్సి వస్తోంది. వైద్యశాలకు చేరుకునే లోపు పశువులు మరణించిన సందర్భాలు సైతం ఉన్నాయి. ఈ పరిస్థితుల నుంచి విముక్తి చేయాలనే ఉద్ధేశ్యంతో పదేళ్ల కిందట అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం పలు గ్రామాల్లో ఉప కేంద్రాల ని ర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. ఈక్రమంలో గంభీర్ పూర్, తాండ్ర్యా ల, భూషణరావుపేట గ్రామాల్లో ఉప కేంద్రాలను నిర్మించారు. పశు వైద్యశాలలకు ఆయా కేంద్రాల్లో అటెండర్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్లను నియమించకపోవడం వల్ల పశువులకు వైద్యం అందడం గగనమైంది. అక్కడి నుంచి రైతులు ఎన్ని సార్లు విన్నవించినా ఆ శాఖ సిబ్బందిని కేటాయించడం లేదు.



భూషణరావుపేటలో పిచ్చిమొక్కల మధ్య పశువైద్యశాల



తాండ్ర్యాలో నిరుపయోగంగా ఉన్న పశువైద్యశాల

సిబ్బందిని నియమించాలి...



గతంలో ఉన్న ప్రభుత్వాలు పశువైద్యంపై నిర్లక్ష్యం చేశాయి. గేదెలు, ఆవులు, గొర్రెల పెంపకందారులకు సకాలంలో వైద్యం అందక నష్టాలకు గురవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం సిబ్బందిని నియమించాలి.

- వన్నెల రాజాగౌడ్, మండల బీజేపీ అధ్యక్షుడు

ప్రతీ గ్రామంలో ఉప కేంద్రాలు అవసరం...



పశు సంపద దేశాభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. పశువైద్యం ఇప్పటికీ పల్లెల్లో మూగజీవాలు మృతి చెందుతుండడం దురదృష్టకరం. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ గ్రామంలో ఉప కేంద్రాలు అవసరమున్నాయి.

- ఏలేటి మారుతీ, మాజీ ఎంపీటీసీ

పింఛన్ల పంపిణీ సమస్య పరిష్కరించాలి

కోరుట్ల: ప్రభుత్వం అందిస్తున్న బీడీ పింఛన్లు, వృద్ధాప్య, వికలాంగ పింఛన్ల పంపిణీలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ సత్యనారాయణకు సోమవారం కోరుట్ల ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ నిర్వాహకులు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణను కలిసి సమస్యను విన్నవించారు. బీడీ, వృద్ధాప్యా, వికలాంగ పింఛన్లను బ్యాంకుల్లో అందిస్తుండడంతో కొంతమేర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మున్సిపల్ కార్యాలయం లేదా, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో పింఛన్లను అందించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. లబ్దిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల హ్యూమన్ రైట్స్ నిర్వాహకులు జక్కుల ప్రసాద్, కస్తాన్ జారీక్, ఎండీ ముజుబర్ రహ్మాన్‌తో పాటు మెమిన్ పుర యూత్ సభ్యులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జాగృతి బలోపేతానికి కృషి చేయాలి

కోరుట్లరూరల్: తెలంగాణ జాగృతి బలోపేతానికి మరింత కృషి చేయాలని జాగృతి యూత్ మండల కన్వీనర్ రాజశేఖర్ పి లుపునిచ్చారు. సోమవారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జాగృతి యువజన సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ కన్వీ నర్‌గా పిట్టల శ్రీని వాస్, కోకన్వీనర్‌గా అనుమల్ల విజయ, బర్క సాయిలను నియా మకం చేసినట్లు ప్రకటించారు. జాగృతి లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ ఆరి ఫ్, ప్రవీణ్, రవి, సల్మాన్, రాములు, సతీశ్ పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

● ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల: పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా పునర్ నిర్మాణం చేసుకోవడంలో విద్యార్థులూ భాగస్వాములు కావాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన టీఆర్‌ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడారు. ఇప్పటి వరకు సుమారు 3 వేల వరకు టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం సభ్యత్వ నమోదును నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డులతో పాటు ఒక్కో మొక్కను ఎమ్మెల్యే కల్వకుంట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, రాష్ట్ర నాయకులు డాక్టర్ వై అనూప్‌రావు, ఎంపీపీ తుమ్మనపల్లి భారతీ, టీఆర్‌ఎస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు గంటేడి కిరణ్మయి, కౌన్సిలర్లు యాటం చిట్టి, బట్టు సునిల్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, పవన్, నాయకులు ఆడెపు మధు, పుప్పాల ప్రభాకర్, గుడ్ల మనోహర్, ఎండీ ఫయీం, టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరి పరశురాం, జిల్లా కన్వీనర్ రాముడగు రాజేశ్, టీఆర్‌ఎస్‌వై నాయకులు ముంజ సునిల్ గౌడ్, గుగ్గిళ్ల సురశ్ గౌడ్, నత్తి రాజ్‌కుమార్, జేడీ సుమన్, కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పొట్ట సురేందర్, డాకూరి వెంకటేశ్, చందు, శేఖర్‌తో పాటు ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదును అందిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

సమష్టి కృషితో ఆలయాన్ని అభివృద్ధి చేద్దాం

కోరుట్ల: సమష్టి కృషితో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో ధర్మకర్తల మండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎలుగూరి కిరణ్, ధర్మకర్తలుగా జుంబర్తి రమేశ్, బెక్కం సుకన్య, సంద శ్రీపతి, ఆడెపు వెంకటేశ్వర్లు, సిరికొండ గోపాల్‌లు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, ఆలయ ఈఓ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: ఎమ్మెల్యే

కోరుట్లరూరల్: పెద్దాపూర్ మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం మండ లంలోని పెద్దాపూర్ గ్రామంలో మల్లిఖార్జున ఆల య అభివృద్ధి కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరయ్యారు. అధ్యక్షుడిగా మెరుగు శేఖర్‌తో పాటు సభ్యులుగా కొమ్ముల రమేశ్, మిట్టపల్లి రవీం దర్‌రెడ్డి, తేలుకంటి లక్ష్మి, ప్రతాప్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల టౌన్: శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరగ్య శాఖాధికారి సుగంధిని సూచించారు. వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నూతనంగా నియమించిన ఆశ కార్యకర్తలకు జూలై 24 నుంచి 31 వరకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామాల్లో విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. అనంతరం కార్యకర్తలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ అధికారులు దీక్షిత, అశోక్, శోభారాణి, కమల కుమారి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ డేలో భాగస్వాములు కావాలి

కలెక్టర్ శరత్

విన్నపాల వేళ...

జగిత్యాల టౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతీ మంగళవారం నిర్వహించనున్న వాటర్ డేలో ఉద్యోగులు భాగస్వాములుకావాలని కలెక్టర్ శరత్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఎ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి 148 మంది దరఖాస్తులు అందజేశారు. ప్రతీ దరఖాస్తుదారుడితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అవార్డుల కోసం జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు


పేర్లు నమోదు చేసుకుంటున్న దరఖాస్తుదారులు

చేసుకోవాలని సూచించారు. మొక్కల సంరక్షణ బాధ్యతపై హరితహారం ప్రత్యేకాధికారులు శ్రద్ధ వహించాలని నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావాణిలో ప్రజలు దరఖాస్తు చేసుకున్న సమస్యల్లో పోలీస్ శాఖ, పంచాయతీ శాఖలకు సంబంధించిన దరఖాస్తులే పరిష్కారం కాలేదని, ఆ దిశగా పోలీస్, పంచాయతీ శాఖ అధికారులు కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. డీఆర్‌వో శ్యాంప్రకాశ్, డీఆర్‌డీఏ పీడీ అరుణశ్రీ, ఆర్డీవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

● డబుల్ బెడ్ రూం పథకానికి దరఖాస్తులు

డబుల్ బెడ్ రూం పథకానికి సోమవారం ప్రజావాణిలో పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. పట్టణ ప్రాంతాల వారు 26 మంది, గ్రామీణ ప్రాంతాల వారు 38మంది దరఖాస్తులు అందజేశారు.

బీర్‌పూర్: ప్రజావాణి కార్యక్రమం ద్వారా సామన్యుల సమస్యలకు వెంటనే పరిష్కారం దొరుకుతుందని తహసీల్దార్ రాజేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రెండు దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా సామాన్యుల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.

రాయికల్: రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ చంద్రప్రకాశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిహారం ఇప్పించాలి..

చేదం పద్మ, గ్రా.దొంతాపూర్, మం.ధర్మపురి



నాలుగున్నర సంవత్సరాల పాటు మా వోయిస్టుగా పని చేసి 1997లో లొంగిపోయాను. లొంగిపోయినవారికి మూడె కరాల భూమి ఇవ్వాలని ఆదేశాలున్నా అందలేదు. భూమితో పాటు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలి.

ట్రై సైకిల్ ఇప్పించండి..

మ్యాతరి కిరణ్, గ్రా.రాయికల్



ఆరేళ్ల క్రితం ఆటో ప్రమాదంలో రెండు కాళ్లకు గాయలయ్యాయి. వికలాంగుడిగా మారాను. ట్రై సైకిల్ కోసం గతంలో అధికారులకు దరఖాస్తు చేసుకున్నా. నడువలేక ఇబ్బందులు పడుతున్నా. ట్రై సైకిల్ ఇప్పించి ఆదుకోవాలి.

వేతన డబ్బులు ఇప్పించండి..

-ద్యావని సత్యనారాయణ, దుబ్బవాడ, మెట్‌పల్లి



మెట్‌పల్లిలోని పాల కేంద్రంలో విధులు నిర్వహించిన సమయంలో నష్టం జరగడంతో ఉద్యోగం నుంచి తప్పించారు. 2014 ఫిబ్రవరి నుంచి జూలై వరకు వేతనం రాలేదు. ఉద్యోగంతో పాటు వేతనం ఇప్పించి ఆదుకోవాలి.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్: ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన ఎదులాపురం సత్తయ్య హత్యకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్ ఏవో మహేశ్వర్‌కు ఎదులాపురం రాజయ్యతో పాటు బీఎస్పీ నాయకులు వినతి పత్రం అందజేశారు. హత్యకు కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

బెల్ట్ షాపు నిర్వాహకుడి రిమాండ్

బీర్‌పూర్: మందుల షాపు పేరుతో మద్యం అమ్మకాలు నిర్వహించిన బెల్ట్ షాపు నిర్వాహకుడు శేఖర్‌ను సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 25న మందుల షాపులో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడన్న సమాచారంతో దాడులు నిర్వహించి నిల్వ ఉన్న మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఆరోగ్యం తెలిపారు.

చలో ఢిల్లీకి తరలిన నాయకులు

జగిత్యాల టౌన్:ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఆగస్టు 1 నుంచి 4 తేదీ వరకు ఢిల్లీలో మాదిగల ఆధ్వర్యంలో మహా ప్రదర్శన దీక్షను ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి అధ్యక్షతన నిర్వహించనున్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మెడపట్ల దుబ్బయ్య, ఆవునూరి శ్రీకాంత్, కలమడుగు శేఖర్, విజయేందర్ ఢిల్లీకి తరలివెళ్లారు.

మల్యాల అధికారులు

శ్రీహరిరెడ్డి,తహసీల్దార్	9490163829
శ్రీనివాసమూర్తి,ఎంపీడీవో	9989773074
రవి,ఎస్సై	9440795284
రాఘవ రెడ్డి,ఎంఈవో	9247627170
అనూష,వ్యవసాయాధికారి	7288894092
సాయి చైతన్య	
పశు వైద్యాధికారి	8790997695
స్వప్నలత,వైద్యాధికారి	9640446304
చినరాజయ్య,ఐకేపీ ఏపీఎం	9177501035
మౌనిక,ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్	7995660423
ఆంజనేయులు,ఏఈ, పీఆర్	8341656297
జ్ఞానేశ్వర్,ఏఈ, పీఆర్	9440347980
బాలకృష్ణ,ఏఈఈ, ట్రాన్స్‌కో	9440811473
రాజ్ కుమార్	
పశు వైద్యాధికారి-2	8008348030
అశోక్,ఏఈఈ, ట్రాన్స్‌కో-2	8333923893
హరిప్రసాద్,	
ఏఈ, మిషన్ భగీరథ	7995660386
రాజేష్,ఏఈ,మిషన్ కాకతీయ	9866876712
రాజశేఖర్,ఏఈ, ఆర్అండ్‌బీ	9440818883
జనార్దన్,ఈవోపీఆర్డీ	9492556728
మనోజ్, ఈసీ, ఈజీఎస్	7095515904
మహేష్,	
సాక్షరభారత్ కో ఆర్డినేటర్	9550003611
మండల సబ్ డివిజన్ అధికారులు	
కృపాకర్,సీఐ	9000202333
శంకరయ్య,డీఈఈ, పీఆర్	9440527668
విజయలక్ష్మి,	
సీడీపీవో, ఐసీడీఎస్	9491051715
మీరయ్య,సబ్ రిజిస్ట్రార్	9849772133
హమీద్‌షా ఖాన్,సబ్ ట్రెజరీ	9951602501
చంద్రకాంత్ రావు	
ఏడీఈ, ట్రాన్స్‌కో	9491061732

మొక్కల పెంపకం ప్రతీ ఒక్కరి బాధ్యత



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

జగిత్యాల అర్బన్: మొక్కల పెంపకం ప్రతీ ఒక్కరి బాధ్యతని ఇన్‌చార్జి డీఆర్‌వో టి.శ్యాంప్రకాశ్ అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో హరితహారంపై జగిత్యాల పట్టణంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆర్డీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం జగిత్యాల రూరల్ మండలంలోని గుట్రాజ్‌పల్లిలో మొక్కలు నాటారు. మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని సూచించారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాల ఆవరణలో చుట్టు పక్కల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ అరుణశ్రీ, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని కోనాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికీ ఐదు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి శేఖర్ గౌడ్, ఎంపీటీసీ కోలపాక లక్ష్మీరాజం, ఎంపీడీవో పుల్లయ్య, కార్యదర్శి శ్రీకాంత్, ఉప సర్పంచ్ అనంతుల స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయ ఆవరణలో హరితహార కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ కొల్ముల శారద, వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్ రెడ్డి మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ వసంత, ఏపీఎం గంగాధర్, ఐకేపీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇప్పించాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్‌లోని అంబేద్కర్ కాలనీవాసులు డబుల్ బెడ్ రూం ఇళ్లు, 3 ఎకరాల భూమి ఇప్పించాలని సోమవారం టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్‌కు పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఎంపీ కవిత సహకారంతో డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి తిరుపతి, వేల్పుల గంగు, రజిత, సత్తమ్మ, జల, లలిత పాల్గొన్నారు.

కృష్ణారావు సేవలు మరువలేనివి

రాయికల్: ఏఎన్ఎల్ పార్శిల్ ఎండీ సీహెచ్ ఎన్‌వీ కృష్ణారావు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని టీఆర్ఎస్ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మండలంలోని ఇటిక్యాల సాయికృష్ణ కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన కృష్ణారావు సంతాప సభలో ఆయన మాట్లాడారు. అనంతరం కలియుగ దైవం ఆధ్యాత్మిక గురువు, కృష్ణారావు యాదిలో సీడీలను కృష్ణారావు సతీమణి నివేదిత, ఏఎన్ఎల్ పార్శిల్ వైస్ ఛైర్మన్ హిమవంత రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ పడాల పూర్ణిమతిరుపతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎలగందుల ఉదయశ్రీలింగం గౌడ్, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఎంపీటీసీ ఏముల సింధూజమురళి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


సీడీ ఆవిష్కరిస్తున్న సంజయ్‌కుమార్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

రాయికల్:యోగాతో విద్యార్థుల్లో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని జిల్లా యోగా ప్రచారక్ కస్తూరి రాజన్న తెలిపారు. మండలంలోని మైతాపూర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం యోగాసనాలపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ప్రధానోపాధ్యాయుడు బొల్లారం గంగారాం, ఉపాధ్యాయుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

- 'ఖని'లో రెండు ముఠాల అరెస్టు
- రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ వెల్లడి

గోదావరిఖని: డబ్బుల ఆశతో మోసాలకు పాల్పడుతున్న రెండు ముఠాలను సోమవారం రామగుండం పోలీసు కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ అరెస్టు చూపారు. రద్దు అయిన పాతనోట్ల మార్పిడి చేయడానికి ప్రయత్నిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద రూ.35.74లక్షల పాతనోట్లతో పాటు ఒక బొలేరో వాహనాన్నిస్వాధీనం చేసుకున్నట్టు,వీటివిలువ రూ.40 లక్షల ఉంటుందన్నారు. అలాగే రూ.40 లక్షల విలువ చేసే పంచలోహ విగ్రహాల దొంగల ముఠాను కూడా అరెస్టు చూపారు.

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ముఠాల అరెస్టు వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారంనకు చెందిన గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తన బంధువు హైదరాబాద్ నివాసి అయిన చిట్టి ఉదయ్‌కుమార్‌కు ఎవరైనా పాత నోట్లు తీసుకువస్తే వాటిని మార్చి కొత్తనోట్లు ఇస్తామని చెప్పాడు. దీంతో ఉదయ్‌కుమార్ తన స్నేహితుడైన కాంత ప్రకాష్‌కు విషయం చెప్పడంతో, ప్రకాష్ చిత్తూరు జిల్లాలోని మదనెపల్లిలో ఉండే తన స్నేహితుడు చింతల హర్షవర్ధన్‌కు ఎన్ఆర్ఐ కోటా కింద పాతనోట్లు మార్పిడి చేయడానికి అవకాశం ఉందని తెలిపాడు. దీంతో హర్షవర్ధన్ తన వద్ద ఉన్న రూ.25లక్షల విలువైన పాత నోట్లను తీసుకుని హైదరాబాద్‌కు వచ్చాడు. అక్కడ ప్రకాష్ తన వద్ద ఉన్న రూ.5లక్షల విలువైన పాతనోట్లు, మరో మిత్రుడు సందీప్ తన వద్ద ఉన్న రూ.5.76లక్షలు, మొత్తం రూ.35.76లక్షల పాతనోట్లతో ఉదయ్‌కుమార్‌తో కలిసి బొలేరో వాహనంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి వచ్చారు. వీరు ఎన్‌టీపీసీలోని ఒక లాడ్జీలో రూము తీసుకున్నారు. లాడ్జి వద్దకు గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాదాసు రవీందర్ రావడంతో పాతనోట్లు తీసుకువచ్చిన హర్షవర్ధన్, కాంత ప్రకాష్, సందీప్, ఉదయ్‌కుమార్‌లు నోట్ల మార్పిడికి ప్రయత్నిస్తుండగా సమాచారం మేరకు రామగుండం సీఐ వాసుదేవరావు ఈ ముఠా సభ్యులను పట్టుకున్నట్టు తెలిపారు. విచారణలో పాత నోట్ల ను కమీషన్‌మీద మార్పిడి చేస్తున్నట్టు నిందితులు అంగీకరించారని వివరించారు.నిందితుల నుంచి రూ.35.76 లక్షల విలువైన పాత నోట్లు, వారు ప్రయాణించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.



ముఠాల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్

అదేవిధంగా గోదావరిఖనిలో పంచలోహ విగ్రహాలను అమ్మడానికి ప్రయత్నిస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన అన్నల్‌దాస్ విజయ్ అక్కడ ఒక ప్రైవేట్ ఫైనాన్స్‌లో పనిచేస్తున్నాడని, అతనికి గోదావరిఖనికి చెందిన ఆటో డ్రైవర్ దాసరి రామస్వామికి పరిచయస్తుడు కావడంతో విజయ్ తన వద్ద దగ్గర రూ.20లక్షల విలువ చేసే రెండు పంచలోహ బుద్ధుని విగ్రహాలు ఉన్నాయని, వాటిని అమ్మిపెట్టాలని కోరాడు.దీంతో రామస్వామి తనకు పరిచయం ఉన్న బస్టాండ్ కాలనీకి చెందిన సింగరేణి మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగికి నీలం తిరుపతికి విషయం చెప్పాడు. విగ్రహాలను అమ్మిపెడితే కమీషన్ వస్తుందని చెప్పడంతో విగ్రహాలు అమ్మేందుకు తిరుపతి అంగీకరించాడు. దీంతో విజయ్ ఒక పంచలోహ బుద్ధ విగ్రహాన్ని రామస్వామితో కలిసి నీలం తిరుపతికి ఇచ్చాడు. ఇంట్లో అమ్మకానికిసిద్ధంగా ఉన్న విషయం తెలుసుకున్న పోలీసులు తిరుపతి ఇంటి వద్ద తిరుపతితో పాటురామస్వామిని అదుపులోకి తీసుకుని విచారించడంతో పాటు హైదరాబాద్‌కు వెళ్లి విజయ్‌కుమార్‌ను అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ముగ్గురు నిందితుల నుంచి రెండు పురాతన పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు.వీటి విలువ రూ.40లక్షలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా ఇలాంటి మోసం చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ హెచ్చరించారు. సమావేశంలో పెద్దపల్లి డీసీపీ కర్ర విజేందర్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ, ఎన్టీపీసీ ఎస్ఐ చంద్రకుమార్ పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న పాతనోట్లు, పంచలోహ విగ్రహాలు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘట న కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లిలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం.. పత్తి స్వామిరెడ్డి(57)తనకున్న వ్యవసాయ భూమిలో రెండు ఎకరాల పొలం వేశాడు. వర్షాలు సరిగా లేని కారణంగా సాగునీరు అందక పొలం ఎండిపోతున్నది. వ్యవసాయసాగు, కుటుంబ అవసరాల రీత్యా స్వామిరెడ్డికి రూ.4 లక్షల వరకు అప్పు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం నీరులేక పొ లం ఎండిపోవడంతో మనస్తాపానికి గురై ఇంటికి తిరిగి వచ్చాడు. పొలం ఎండిపోవడం, అప్పులు తీరవనే మనస్తాపంతో ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన స్వామిరెడ్డి భార్య కేకలు వేయడంతో చుట్టు పక్కలవారు సుల్తానాబాద్‌కు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ధాన్య వ్యాపారి అరెస్టు

ఓదెల: రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, వారికి మోసం చేసిన సంఘటనలో సిద్దిపేట జిల్లా వాసి పోలీసులకు పట్టుబడ్డాడు. మండలంలోని నాంసానిపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని అమాయక రైతులను మోసం చేసి పరారీలో ఉన్న పేరాల తిరుపతిరావును అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. సిద్దిపేట జిల్లా దర్గాపల్లికి చెందిన తిరుపతిరావు నాంసానిపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలంలో సుమారు రూ.65 లక్షల విలువ చేసేధాన్యాన్ని తూకం వేసుకొని తీసుకెళ్లాడు. వ్యాపారి రాకపోవడంతో మోసానికి గురైనట్లు గుర్తించిన రైతులు పోలీసులను ఆశ్రయించడంతో ధాన్య వ్యాపారి మోసం బహిర్గతమైంది. గతంలో ఇతని బావ రైతులను మోసం చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందని, ఇప్పుడు తిరుపతిరావు కూడా రైతులను నట్టేటముంచుతున్నాడని ఎస్ఐ తెలిపారు.ప్రస్తుతం నాంసానిపల్లి రైతులకు రూ.14 లక్ష లు రావాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.

పుస్తెలతాడు అపహరించిన కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష

జగిత్యాల టౌన్ : మహిళ మెడలోంచి పుస్తెల తాడును అపహరించిన కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి ఎస్. మధు సోమవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన చింతనూరి భీంరావు వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భీంరావు వద్ద ఇదే గ్రామానికి చెందిన మారంపెల్లి రాజయ్య అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పని సరిగ్గా చేయకపోవడంతో రాజయ్యను భీంరావు పనిలో నుంచి తొలగించాడు.గుర్తుతెలియని వ్యక్తి భీంరావు భార్య మెడలోంచి మూడు తులాల పుస్తెల తాడును అపహరించుకుపోయాడు.బాధితులు జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.అప్పటి ఎస్సై రామ్మూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. గుర్తు తెలియని దొంగను మారంపెల్లి రాజయ్యగా గుర్తించి కోర్టుకు హాజరుపరిచారు.

కోర్టు కానిస్టేబుల్ సాబీర్ 8 మం ది సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఏపీపీ జ్యోతి రెడ్డి కేసు వాదించారు. వాదోపవాదనలు విన్న జడ్జి మధు నేరం రుజువు కావడంతో ముద్దాయి మారంపెల్లి రాజయ్యకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించ ని క్రమంలో మరో రెండు నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చారు.

కబలించిన అతివేగం

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు యువకుల మృతి

బోయినపల్లి :మండలంలోని వరదవెల్లి పునరావా సకాలనీ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరి గింది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొని ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందా రు.మరో యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. సిరిసిల్ల మండలం రగుడు గ్రామానికి చెందిన బూర శ్రీనివా స్(25) అనే యువకుడు రాజన్నపేటకు వెళ్తున్నాడు. వేములవాడకు చెందిన పుప్పాల నరేశ్ (20), సాయి (21), శీలం శ్రీకాంత్‌లు మరో ద్విచక్ర వాహనం పై బోయినపల్లి నుంచి కొదురుపాకవైపు వస్తున్నారు. ము గ్గురు యువకులు అతివేగంగా వచ్చి శ్రీనివాస్ ప్రయా ణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈప్రమాదంలో పుప్పాలనరేశ్, సాయి, శ్రీనివా స్‌లు అక్కడికక్కడే మృతిచెందగా గాయపడిన శ్రీ కాంత్‌ను చికిత్స నిమిత్తం వేములవాడ ఆసుపత్రికి త రలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వేములవాడ టౌన్ సీఐ, ఎస్ఐ మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.



సంఘటనా స్థలం వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

- బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉద్వేగం... ఉత్కంఠ

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: నేరేళ్ల, జిల్లెల్ల ఘటన బాధితులకు అండగా కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమం రెండు రోజుల పాటు ఉత్కంఠ, ఉద్వేగ పరిస్థితుల మధ్య కొనసాగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగల్లపల్లి మండలం నేరేళ్ల, జిల్లెల్ల గ్రామాల మధ్య ఇసుక లారీలను దహనం చేశారని 12 మందిపై కేసు నమోదు చేసి 8 మందిని 26 రోజుల క్రితం పోలీసులు అరెస్ట్ చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా పరిగణించాయి. సోమవారం సిరిసిల్లలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ, బాధితులను పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకులు యజాతీయ నాయకురాలు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను ఆహ్వానించారు. పోలీసులు బహిరంగ సభకు అనుమతి ఇవ్వకపోవడం, కాంగ్రెస్ పార్టీ సభను జరిపి తీరుతామని అనడంతో రెండు రోజులుగా ఉత్కంఠ పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు సిరిసిల్లలో 30 పోలీస్ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చారు. కాంగ్రెస్ నాయకులు అనుమతి కోసం పెట్టుకున్న దరఖాస్తును పోలీసులు, కలెక్టర్ తిరస్కరించారు. యథావిధిగా సభ ఏర్పాటు, బాధితుల పరామర్శకు ఏర్పాట్లు చేయడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఆదివారం రాత్రి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డితోపాటు ఇతర నేతలు కరీంనగర్‌కు చేరుకున్నారు.

● భారీగా పోలీసు బలగాల మోహరింపు

దీంతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారీ పోలీస్ బలగాలను మోహరింపజేశారు. ఆరు వందల మంది వరకు డీఎస్పీ స్థాయి నుంచి హోంగార్డుల వరకు బందోబస్తును ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు అనుమతి కోసం కోర్టును కూడా ఆశ్రయించారు. సోమవారం కోర్టు నుంచి అనుమతి రాకపోవడంతో కరీంనగర్ నుంచి సిరిసిల్ల వరకు పోలీస్ బలగాలు బందోబస్తుగా ఉండడం ఏ క్షణమైనా మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం సాగింది. సిరిసిల్లకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కూడా కాంగ్రెస్ నాయకులు తరలిరాగా సిరిసిల్ల జిల్లా సరిహద్దులోనే అడ్డుకోవడంతో తిరిగి వెళ్లిపోయారు.

● నిఘా నీడలో సిరిసిల్లకు పయనం...

కాంగ్రెస్ పార్టీ ఛలో సిరిసిల్ల బహిరంగ సభ నేరేళ్ల, జిల్లెల్ల బాధిత కుటుంబాల పరామర్శకు మీరాకుమార్‌తో పాటు కాంగ్రెస్ అగ్రనేతలందరూ సిరిసిల్లకు బయల్దేరారు. కాంగ్రెస్ నాయకులు వ్యూహాత్మకంగా నేరుగా బైపాస్ రోడ్డు నుంచి తంగళ్లపల్లి మండలం నేరేళ్ల, జిల్లెల్ల గ్రామాలకు మీరాకుమార్ కాంగ్రెస్ అగ్రనేతలు చేరుకున్నారు. అప్పటికే గ్రామంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్‌తో పాటు సిరిసిల్ల, జగిత్యాల ఎస్పీలు, ఆరుగురు డీఎస్పీలు, 25 మంది సీఐలు 35 మంది ఎస్‌లు, 600 మంది సిబ్బంది బందోబస్తులో ఉన్నారు. సిరిసిల్ల జిల్లా సరిహద్దులోనే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు మీరాకుమార్ కు స్వాగతం పలికారు. మీరాకుమార్‌తో పాటు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసన సభాపక్ష నేత జానారెడ్డి, ఉపనేత జీవన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వి హన్మంత రావు, మాజీ మంత్రులు శ్రీధర్‌బాబు, సబితా ఇంద్రారెడ్డి, గీతారెడ్డి, షబ్బీర్‌అలీ, పొన్నాల లక్ష్మయ్య, సుద్దాల దేవయ్య, మాజీ విప్ ఆరెపల్లి మోహన్, మాజీ ఎంపీ మధు యాష్కీ, పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు మృత్యుంజయం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మీరాకుమార్ రాకతోనే టీ ఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మీరాకుమార్ బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు.




మీరాకుమార్‌తో తన గోడు వెల్లబోసుకుంటున్న బాధిత కుటుంబసభ్యురాలు, కరీంనగర్ జైలు వద్ద పోలీసుల బందోబస్తు

పర్యటన సాగిందిలా..

- 12.40 కరీంనగర్ జైల్లో బాధితులకు మీరాకుమార్, కాంగ్రెస్ నేతల పరామర్శ
- 1.30: డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం
- 1.40: నేరెళ్లలో బహిరంగ సభకు అనుమతి నిరాకరిస్తూ కోర్టు ఉత్తర్వులు
- 2.30: నేరెళ్లకు పయనం
- 3:15: నేరెళ్లలో బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ, ఆర్థిక సాయం అందజేత
- 4:15: జిల్లెల్లలో బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ, ఆర్థిక సాయం అందజేత
- 5:30: హైదరాబాద్‌కు తిరుగుపయనం

● కంటతడి పెట్టిన మీరాకుమార్

ఢిల్లీ నుంచి పెద్దామె వస్తుందని తమ బాధలు వింటుందని, తమకు న్యాయం చేస్తుందని రెండు రోజులుగా బాధిత కుటుంబాలు ఎదురు చూశాయి. సోమవారం మధ్యాహ్నం మీరాకుమార్ నేరెళ్ల గ్రామ పంచాయతీ కార్యలయానికి చేరుకున్నారు. అప్పటికే లారీ ఢీకొని మృతి చెందిన భూమయ్య కుటుంబంతోపాటు పోలీస్‌లు అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురై జైల్లో ఉన్న మాజీ సర్పంచ్ పెంట బానయ్య, కోల హరీష్, గంధం గోపాల్, చేప్యాల బాలరాజు, కుంటుంబ సభ్యులు ఉన్నారు. మీరాకుమార్ రావడంతోనే ఒక్కసారిగా కన్నీటి పర్యంత మయ్యారు. పోలీసులు అర్ధరాత్రి తమ వారిని తీసుకెళ్లిన విధానాన్ని చెపుతూ కంటతడి పెట్టారు. వారిని చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా తమపై బ్రోతల్ కేసులు పెడుతామని భయపెట్టారని కులం పేరుతో దూషించారని తెలిపారు. వారి బాధ విన్న మీరాకుమార్ కూడా కంట తడి పెట్టారు. అండగా ఉంటానని, అందుకే ఢిల్లీ నుంచి వచ్చానని తెలిపారు. వారిని ఓదార్చి జిల్లెల్ల గ్రామంలోని చీకోటి శ్రీనివాస్, గణేష్, బత్తుల మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి పిల్లలను చూసి మీరాకుమార్ చలించిపోయారు. చిన్నారులను దగ్గరికి తీసుకుని మంచి చదువులు అందిస్తానని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. లారీలు ఢీకోని మృతిచెందిన భూమయ్య, కరుణాకర్, మల్లేశం కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మీరాకుమార్ వెంట జిల్లా అధ్యక్షుడు మృత్యుంజయం, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద, పీసీసీ ప్రధాన కార్యదర్శులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, వేణుగోపాల్, చీటి ఉమేష్‌రావు, కెకె మహేందర్‌రెడ్డి ఉన్నారు.

● అనుమతివ్వకపోవడం శోచనీయం

- మాజీ మంత్రి దానం నాగేందర్

ఆంధ్రజ్యోతి, కరీంనగర్: నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి అనుమతి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్య అవివేకమైందని మాజీ మంత్రి దానం నాగేందర్ అన్నారు. ఆయన నేరెళ్ల జైలు ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ నేరెళ్ల, జిల్లెల్ల, రాంచంద్రాపూర్ గ్రామాలకు చెందిన 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని నాలుగు రోజులపాటు గొడ్డునుబాదినట్లు బాదరని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనసాగిస్తుందన్నారు. గతంలో జైలు సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తే అనుమతి ఇచ్చేవారని, కాని నేడు జైళ్ల శాఖ డీఐజీ జైలులో కూర్చుని అనుమతులు పరిశీలించే అవసరమేమున్నదని అన్నారు. ప్రభుత్వం విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని దానం నాగేందర్ అన్నారు.

● కరీంనగర్ జైలు వద్ద భారీ బందోబస్తు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నేరెళ్ల ఘటనలో కరీంనగర్ జిల్లా జలైలో ఉన్న 8 మంది బాధితులను లోక్‌స మాజీ స్పీకర్ మీరాకుమార్ పరామర్శించారు. సోమవారం మద్యాహ్నం 12:40 గంటలకు ఆమె కరీంనగర్ జైలుకు చేరుకుని 8 మంది బాధితులను పరామర్శించారు. నాటి ఘటన, ఆ తరువాత జరిగిన పరిణామాలను బాధితులను అడిగి తెలసుకున్నారు. మీరాకుమర్‌తో పాటు తెలంగాణ ఇన్‌చార్జి కుంతియా, ఎస్సీసెల్ చైర్మన్ కొప్పుల రాజు, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత జానారెడ్డి, మాజీ మంత్రులు గీతారెడ్డి, షబ్బీర్ అలీ, ఏఐసిసి కార్యదర్శి వి హన్మంతరావులను రెం డు విడతలుగా ములాఖత్‌కు జైలు సూపరింటెండెంట్ ఎన్ శివకుమార్‌గౌడ్ అనుమతించారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సంపత్‌లు జైలు లోపలికి వెళ్ళినప్పటికీ వారిని అనుమతించలేదు. కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో జైలు వద్దకు చేరుకున్నారు. జైలు పెట్రోల్‌బంక్ వద్దనే భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలు, నాయకులు, కార్యకర్తలు జైలు ఆవరణలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. జైలు ములాఖత్ ఉన్న వారినే ఆవరణలోకి అనుమతించాలని పోలీసు అధికారులు నిర్ణయించినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు సృష్టించమని, సహకరించాలని పొన్నం ప్రభాకర్ జైలు వద్ద విధులు నిర్వహిస్తున్న హుజురాబాద్ ఏసీపీ రవీందర్‌రెడ్డిని కోరారు. దీంతో కొందరు నాయకులను జైలు ఆవరణలోకి అనుమతించారు.

నేరెళ్ల దాడిని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాం...

● లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: నేరెళ్లలో దళితులు, వెనుకబడిన తరగతుల వారిపై పోలీసుల దాడిని పార్లమెంట్ ఉభయసభల్లో ప్రస్తావిస్తామని, ఈ ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అన్నారు. పోలీసుల దెబ్బలతో తీవ్రంగా గాయపడి కరీంనగర్ జైలులో ఉన్న ఎనిమిది మంది బాధితులను ఆమె సోమవారం పరామర్శించారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల వారిని విచక్షణ రహితంగా హింసించిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడంతోపాటు బాధితులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ వర్గాలవారైతే కోరుకున్నారో వారిపైనే పోలీసులు దాడులకు పాల్పడుతున్నారని, రక్షించేవారే భక్షకులుగా మారి దాడులు చేశారని ఆమె విమర్శించారు. ఇసుక రవాణా కారణంగా ఇప్పటి వరకు తమ గ్రామంలో ఐదుగురు చనిపోయారని అక్కడి సర్పంచ్ తెలిపారని, బాధ్యులైన ఒక్కరిపై కూడా కేసు నమోదు చేయలేదన్నారు. ఇసుక మాఫియా ఆగడాలు చూస్తే వారికోసమే ఈ తెలంగాణ రాష్ట్రం ఇచ్చామా అని అనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకమాఫియాను అంతచేయాలన్నారు. జైలులో ఉన్న బాధితులను చూస్తే కన్నీరు ఆగడం లేదని, ఐదు రోజులపాటు పోలీసులు పెట్టిన హింసలతో ఒకరి కిడ్నీ చెడిపోగా ఒకరికి ఊపిరితిత్తుల ఎముక విరిగిందని, వారికి కరెంట్ షాక్‌లు ఇచ్చారని ఆమె అన్నారు. తమపై జరిగిన హింసను కోర్టులో చెబితే వారి కుటుంబ సభ్యులైన మహిళలను బ్రోతల్ కేసుల్లో ఇరికిస్తామని బెదిరించారని తెలిపారు. తెలంగాణ వస్తే మహిళలకు గౌరవం లభిస్తుందని ఆశించామని ఇప్పుడు అదే తెలంగాణలో సిగ్గుచేటైన పరిస్థితులున్నాయన్నారు. తెలంగాణలో ద ళితులపై దాడులు బాధించిందన్నారు. కష్టసుఖాల్లో తెలంగాణ ప్రజలు తనను గుర్తుచేసుకున్నందుకు దన్యవాదాలన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మీరాకుమార్

● కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా..

- పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా ఉందని, పోలీసులు వారికి ప్రైవేట్ సైన్యంగా పనిచేస్తున్నారనివిమర్శించారు. డీజీపీ అనురాగ్‌శర్మ నుంచి కిందిస్థాయి అధికారి వరకు రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. తన బంధువులు ఇసుక కాంట్రాక్టుల్లో ఉన్నారా లేరా, సంతోష్ రావు నేతృత్వంలో గోల్డ్ మైన్ ఇసుక రవాణా చేస్తుందా లేదా కేసీఆర్ జవాబివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్పీ ఎవరి అండ చూసుకొని రెచ్చిపోతున్నారో, డీజీపీ, ఎస్పీ ఎవరి ఒత్తిడి వల్ల ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతున్నారో చెప్పాలని ఆయన అన్నారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పోరాడుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

● బాధితుల గొంతుకలమవుతాం...

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: 'నేరెళ్ల ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరపాలి. బాధితుల గొంతునవుతాం' అని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అన్నారు. నేరెళ్ల, జిల్లెల్లలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపీలు ఎందుకూ బాధిత కుటుంబాలను పరామర్శించడానికి రాలేదని అన్నారు. బాధిత కుటుంబాల పిల్లలకు మంచి విద్యను అందిస్తామని, బాధితులకు వైద్య సేవలు అందిస్తామని అన్నారు. దళితులు పులిబిడ్డలాగా ధైర్యంగా బతకాలని, సంపదను సృష్టించే వాళ్లం మనమే అన్నారు.

● నా నేతృత్వంలోనే ఎన్నికలకు..

- టీపీసీసీ అధ్యక్షుడు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



తన నేతృత్వంలోనే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీకి దిగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కరీంనగర్‌లో ఆయన 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'తో ప్రత్యేకంగా మాట్లాడారు. తన నాయకత్వంలోనే వచ్చే ఎన్నికల్లో పార్టీ ముందుకు సాగుతుందని చెప్పి టీపీసీసీ అధ్యక్ష పదవిపై జరుగుతున్న ఊహగానాలకు తెరదించారు. తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల పెంపు విషయంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెలువడిన తర్వాత కాంగ్రెస్ కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. నేరెళ్ల బాధితులను లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌తోపాటు కలిసి పరామర్శించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో రైతులు, దళితులు, అనేకవర్గాలు దగా పడుతున్నారని అన్నారు.

హరితహారం.. వర్షాభావం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి వర్షాభావం అడ్డంకిగా మారింది. చాలా చోట్ల గుంతలు తవ్వి మొక్కలు నాటేందుకు ఎదురు చూస్తున్నారు. ఈ సీజన్‌లో 1.32 కోట్ల మొక్కలు నాటేందుకు అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వర్షాభావం కారణంగా ఇప్పటి వరకు కేవలం 50 లక్షల మొక్కలు మాత్రమే నాటారు. నాటిన కొన్ని చోట్ల ట్రీగార్డులు ఏర్పాటు చేయకపోవడంతో మొక్కలు పశువులకు అహారంగా మారాయి.

- ఆంధ్రజ్యోతి, జగిత్యాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి వర్షాభావం అడ్డంకిగా మారింది. పది రోజులుగా వర్షాలు కురియకపోవడం వల్ల నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. చాలా చోట్ల మొక్కలకు ట్రీ గార్డులను ఏర్పాటు చేయకపోవడంతో పశువులు తినేశాయి. కొన్నిచోట్ల మొక్కలను బతికించుకునేందుకు అధికారులు ట్యాంకర్లతో మొక్కలకు నీటిని పోస్తూ తమవంతు ప్రయత్నం చేస్తున్నారు. ఈ సీజన్‌లో 1.32 కోట్ల మొక్కలు నాటేందుకు అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వర్షాభావం కారణంగా ఇప్పటి వరకు కేవలం 50 లక్షల మొక్కలు మాత్రమే నాటారు. మిగతా లక్ష్యం చేరుకునేందుకు ఇప్పటికే చాలా వరకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచుకు న్నారు. వర్షాలు కురియగానే నాటడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

పది రోజులుగా వర్షాభావం...

వర్షాకాలం ప్రారంభం అయి దాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ చెరువులు, కుంటల్లోకి నీరు చేరేంతగా వర్షాలు కురియలేదు. గత ఏడాది కూడా జులై చివరి వారంలో వర్షాలు ప్రారంభమై పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరుసగా వర్షాలు కురుస్తూనే వచ్చాయి. కానీ ఈసారి అప్పుడప్పుడు చెదురు మదురు వర్షాలే తప్ప జిల్లాలో ఇప్పటికీ పూర్తి స్థాయిలో వర్షాలు కురిడం లేదు. మరీ పది రోజులుగా అయితే చినుకుల జాడే కనిపించడం లేదు. కేవలం అప్పుడప్పుడు మేఘావృతం అవడం తప్ప వర్షం కురియడం లేదు. ఫలితంగా రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితులు దాపురించాయి. ఇక భూగర్భ జలాలు కూడా బాగానే పడిపోయాయి. ఆగస్టులో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు ప్రకటిస్తున్నా ఏ మేరకు కురుస్తాయో చూడాల్సిందే.

లక్ష్యం1.32 కోట్లు.. నాటింది 50 లక్షలు.

హరితహారం కార్యక్రమంలో భాగంగా అధికార యంత్రాంగం జిల్లాలో మొత్తం 1.32 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వర్షాలు సరిగా లేకపోవడం వల్ల కాస్త వెనుకడుగు వేయాల్సి వచ్చింది.



జగిత్యాల బైపాస్ రోడ్డులో వాడిపోయిన మొక్క



మల్లాపూర్‌లో వాడిపోతున్న మొక్కలు



ధర్మపురి మండలంలో మొక్కలకు రక్షణగా ముళ్ల కంచె ఏర్పాటు

ఇప్పటి వరకు కేవలం 50 లక్షల మొక్కలు మాత్రమే నాటారు. అయితే గత పది రోజులుగా వర్షాలు కురియకపోవడంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా నాటిన మొక్కలు ఎండిపోయే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికే చాలా చోట్ల మొక్కలు ఎండిపోతున్నాయి.ఇప్పటికే చాలా వరకు గుంతలను తీసి సిద్ధం చేసుకుని పెట్టుకున్నారు. వర్షాలు కురియగానే మొక్కలు నాటే విధంగా ప్రణాళికను రూపొందించు కున్నారు.

ఉపాధి హామీతో అనుసంధానం....

హరితహారం కార్యక్రమంలో మొక్కలను నాటేందుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం అనుసంధానం చేసింది. ఇందులో భాగంగా ఉపాధి హామీ కూలీలతో గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం, నాటిన మొక్కలకు రక్షణ ఏర్పాట్లు చేయడం, నీరు పోయడం, మొక్కలను సంరక్షించడం వంటి పనులను అప్పగించారు. దీంతో అధికారుల పని సులువైంది. మొక్కలు నాటేందుకు పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు మార్గం సుగమమైంది. అలాగే ఉపాధి కూలీలకు కూడా నిరంతరం ఉపాధి లభిస్తుంది. దీంతో రెండు రకాల లాభాలు ఉండటం వల్ల పథకం అమలులో ఫలితాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. లక్ష్యం చేరుకునేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

నాటిన ప్రతి మొక్కను కాపాడుతాం : డాక్టర్ ఎ.శరత్, జిల్లా కలెక్టర్

నాటిన ప్రతి మొక్కను కాపాడేందుకు ముందు నుంచే ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో మాదిరిగా కాకుండా 95 శాతం మొక్కలను ఉపాధి హామీ కింద తీసుకుంటున్నాం. మొక్కలకు ముళ్ల కంచెలు పెట్టడం, నీరు పోయడంలాంటి పనులన్నీ ఉపాధి హామీ కూలీలకే అప్పగిస్తున్నాం. కోటి 32 లక్షలు జిల్లాలో మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటివరకు 50 లక్షల మొక్కలు నాటాం. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా గుంతలు తవ్వుతున్నాం. ఒకటి, రెండు వర్షాలు కురియగానే లక్ష్యాన్ని పూర్తి చేస్తాం.

చెరుకు రైతులకు రవాణా చార్జీల చెల్లింపు



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి టౌన్: పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముత్యంపేట ఎన్‌డీఎస్ఎల్ పరిధిలోని సుమారు 1142 మంది రైతులకు ప్రభుత్వం విడుదల చేసిన రూ. 1.57 కోట్ల చెరుకు రవాణా చార్జీలను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్మాగారంలో లేఆఫ్ విధించిన కారణంగా రైతులు బాధపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఎన్‌డీఎస్ఎల్ కర్మాగారాలు తెరుచుకోనున్నాయని పేర్కొన్నారు. చెరుకు రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో షుగర్ కేన్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట రవి, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు మర్రి సహదేవ్, డీలర్ మల్లయ్య, వాకిటి సత్యంరెడ్డి చెరుకు రైతులు పాల్గొన్నారు.

జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలి

జగిత్యాల టౌన్ : జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఎంఎ చౌదరి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ బీడీ, సిగార్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేట్టారు. బీడీ కార్మికులందరికీ రూ.1000 జీవన భృతిని ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2010 సంవత్సరంలో బీడీ కార్మికులు 32 రోజుల పాటు నిరవధిక సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం జీవో నెంబర్ 41ని విడుదల చేసిందని పేర్కొన్నారు. విడుదల చేసిన జీవో ప్రకారం 1000 బీడీలకు రూ.300 ఇవ్వాలని, కేవలం రూ.173 ఇస్తుండటంతో కార్మికులు రూ.127 నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీవో 41ని అమలు చేసి కార్మికులను ఆదుకుని బీడీ పరిశ్రమపై పెట్టిన ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు కార్మికులు టెలిఫోన్ బీడీ కంపెనీ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ శరత్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ ఎం. రాజలింగు, బీడీ ప్యాకర్ల సంఘం నాయకులు ఎ.నాగయ్య, రవీందర్, శ్రీను, నర్సయ్య, మల్లేష్, సత్యనారాయణ, నర్సయ్య, భీమయ్య, సురేష్, 15 సెంటర్ల బీడీ ప్యాకర్లు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆర్డీవో తనిఖీలు

● మెట్‌పల్లిలో ప్రిన్సిపాల్ తొలగింపు
● ధర్మపురిలో స్టాఫ్ నర్సు సస్పెన్షన్



సత్యనారాయణను సస్పెండ్ చేసి బొకే అందిస్తున్న ఆర్డీవో

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాల జిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాలను జగిత్యాల ఆర్డీవో, ఇన్‌ఛార్జి మైనార్టీ సంక్షేమ అధికారి డాక్టర్ నరేందర్ సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. పలుచోట్ల మైనార్టీ గురుకుల పాఠశాల పనితీరు బాగా లేదంటూ ఆరోపణలు రావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో తనిఖీలు చేయగా, పలు చోట్ల నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న అధికారులపై వేటు వేశారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్డీవో నరేందర్ మాట్లాడుతూ ఇరు వర్గాలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. మెట్‌పల్లిలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న సత్యనారాయణ విధులకు సక్రమంగా రావడం లేదన్నారు. పాఠశాలకు కనీసం కిటికీలు, దర్వాజలు కూడా లేవని, ప్రిన్సిపాల్ విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని తేలిందన్నారు. 226 మంది విద్యార్థులకు 58 మంది విద్యార్థులు మాత్రమే వచ్చారన్నారు. దీనిపై కలెక్టర్‌కు నివేదిక సమర్పించగా సస్పెండ్ చేయాలని ఆదేశించారని అన్నారు. ధర్మపురి మండలంలోని మగ్గిడిలో ఉన్న మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్న స్వర్ణలత విధులకు రావడం లేదని సోమవారం చేసిన ఆకస్మిక తనిఖీలో తేలిందన్నారు. ఆమెను కూడా సస్పెండ్ చేస్తున్నామన్నారు. మెట్‌పల్లి గురుకుల పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా మగ్గిడిలో పని చేస్తున్న ఇక్రమ్ కౌసర్‌ను బదిలీ చేశామని, మగ్గిడికి జగిత్యాల గురుకుల పాఠశాలలో పని చేస్తున్న లక్ష్మీనారాయణను బదిలీ చేశామన్నారు. జిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సూచనలు చేశారు. జగిత్యాలలోని బాలుర గురుకుల పాఠశాలకు రూ.లక్ష మంజూరయ్యాయని, కనీసం లైట్లు కూడా ఎందుకు పెట్టించడం లేదని మందలించారు. మగ్గిడిలో ఇంత వరకు పని చేసిన కౌసర్‌ను విధులు బాగా నిర్వర్తించాలని చెబుతూనే మీపై కూడా ఫిర్యాదులు ఉన్నాయని, మెట్‌పల్లిలో బాగా పని చేయాలన్నారు. కోరుట్ల గురుకుల పాఠశాలలో ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. రూ.కోటి 87 లక్షల బీసీ స్కాలర్‌షిప్‌లు మంజూరయ్యాయని, ఇందులో రూ.కోటి 19 లక్షల 20 వేల స్కాలర్‌షిప్‌లు కాగా, రూ.58 లక్షల 27 వేలు, రూ.10 లక్షల 11 వేలు ఆర్‌టీఎఫ్ ఉన్నాయని అన్నారు.



మెట్‌పల్లిలో బాగా పని చేయాలంటూ కౌసర్‌కు బొకే ఇస్తున్న ఆర్డీవో